కర్నూలు | నంద్యాల
వార్త
6 ఏప్రిల్ , 2023 గురువారం పేజీలు 4

# విద్యార్థులను అభినందించిన మాజీ ఎంపీ టిజి వెంకటేష్



**కర్నూలు విద్య, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** నగరంలోని సంకల్బాగ్‌లో ఉన్న తమ నివాసంలో జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టిజి వెంకటేష్ ఒలంపియాడ్‌లో పాల్గొని ప్రతిభ కనబరిచిన ఎన్ఆర్‌పేట బాష్యం పాఠశాలకు చెందిన విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా వారికి నగదు ప్రొత్సాహంతో పాటు మెడల్స్‌ను పంపిణి చేశారు. కార్యక్రమంలో బాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర భ్ంగా మాజీ ఎంపీ టిజి మాట్లాడుతూ బాష్యం పాఠశాల విద్యార్థులు క్వెస్ట్ ఒలంపియాడ్‌లో ప్రతిభ కనబరచడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షల్లో ఈ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఒలంపియాడ్ పోటీల్లో తమ విద్యార్థులు రాష్ట్ర, జిలా ్లస్థాయిల్లో ప్రతిభ కనబరిచారని తెలిపారు. మాజీ ఎంపీ చేతుల మీదుగా నగదు ప్రొత్సాహంతో పాటు మెడల్స్ అందజేసినటు ్ల వివరిం చారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఇలాంటి పోటీ పరీక్షలకు సిద్దం చేయడంలో భాష్యం పాఠశాల ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు.

# రమణీయం.. రంగనాథుని రథోత్సవం..



**రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత ప్రఖ్యాతి గడించిన శ్రీ తర్తూరు రంగనాథస్వామి రథోత్సవం బుదవారం సాయంత్రం భక్తజన సందోహం మధ్య అత్యంత రమణీయంగా సాగింది. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల రైతులు ఉదయమే బక్షాల బండ్లతో తర్తూరుకు చేరుకుని వాటిని రథంపైకి చల్లి మొక్కు తీర్చుకున్నారు. స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు ముగిసిన అనంతరం పల్లకిలో రంగనాథున్ని గ్రామ పురవీధుల్లో ఊరేగించి రథశాల వద్దకు తీసుకువచ్చారు. అక్కడ ప్రత్యేకంగా పూలతో అలంకరించిన రథంపై స్వామివారిని ఆసీనులు గావించారు.**

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** రథానికి బలిహోమం చేసి సాష్టాంగ నమస్కార కార్యక్రమాల అనంతరం ఎంఎల్ఏ ఆర్థర్, సీనియర్ వైసిపి నాయకులు బైరెడ్డి మల్లికార్జునరెడ్డిలు రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రథశాల నుంచి కాకిలేరు వాగు బ్రిడ్జి వరకు రథయాత్ర కొనసాగింది. మళ్లీ అక్కడి నుంచి రథాన్ని యథాస్థానానికి చేర్చారు. ఎండవేడిమి దెబ్బ రంగనాథ స్వామి రథోత్సవంపై ప్రభావం చూపింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో 3 డిఎస్‌పిలు, ఎస్ఐలు వెంకటసుబ్బయ్య, మారతి శంకర్, ఓబులేసు, అశోక్ మరోముగ్గురు ఎస్ఐలు 50మంది పోలీసులు, 20 మంది స్పెషల్ పార్టీ పోలీసులు, బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లయ్య యాదవ్, ఎంపిడిఓ మంజులావాణి, ఈఓఆర్‌డి మణమంజరి, సూపరిన్‌డెంట్ జ్యోతి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మెన్ దాసి సుధాకరరెడ్డి, జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, ఆలయ చైర్మెన్ ప్రతాపరెడ్డి, మద్దిలేటి రెడ్డి(నానిరెడ్డి) వైకాపా మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి, తువ్వా రామక ృష్ణారెడ్డి, వైఎస్‌ఎంపిపి క ృష్ణారెడ్డి, చంద్రమౌళి, విఆర్‌ఓలు, గ్రామనాయకులు పాల్గొన్నారు.

రంగనాథుని సన్నిధిలో పలువురు ప్రముఖులు:

తర్తూరు రంగనాథస్వామి రథోత్సవం ప్రారంభించేందుకు ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్, సీనియర్ వైకాపా నాయకులు బైరెడ్డి మల్లికార్జున రెడ్డిలు, కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి బుదవారం సాయంత్రం 4.30గంటలకు దేవాలయానికి చేరుకున్నారు. ఇఓ వెంకటరమణ పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.

## శ్రీరాముడు ప్రతిష్టించిన..

# శివలింగమే శ్రీరామలింగేశ్వరుడు..



**కందుకూరు(కోసిగి), ఏప్రిల్ 5, ప్రభాతవార్త : ఆలయ చరిత్రను పరిశీలిస్తే:** త్రేతాయుగంలో అవతార పురుషుడైన శ్రీరాముడు లంకలో రావణాసురున్ని సంహరించిన అనంతరం సీతాదేవి, సోదరుడు లక్ష్మణుడితో పాటు హనుమంతునితో కలిసి అయోధ్యకు తిరుగు ప్రయాణం చేస్తూ వస్తుండగా తుంగభద్రానది తీరంలో పచ్చని చెట్లతో ప్రశాంతమైన వాతావరణంతో నిండిన కందుకూరు అనే ఈ స్థలంలో విశ్రాంతి తీసుకున్నాడు..అయితే శివపూజా నిష్ట గరిష్టుడైన శ్రీరాముడు శివపూజకు వేళ సమీపిస్తుండడంతో హనుమంతున్ని ఆఘమేఘాల మీద కాశీకి పంపి అక్కడి నుండి శివలింగాన్ని తెప్పిస్తాడు.. దీంతో శ్రీరాముడే స్వయంగా తన స్వహస్తాలతో శివలింగాన్ని ఇక్కడ ప్రతిష్ట చేసి భక్తితో పూజ చేసినట్లు చరిత్ర ద్వారా ఇక్కడ దొరికిన శిలా శాసనముల ద్వారా తెలిసినట్లు పెద్దలు తెలుపుతున్నారు.. కాగా కాల క్రమేణ ఈ శివలింగం తుంగభద్రానది వరదల వల్ల, ప్రకృతి ప్రకోపంతో మట్టిలో కలిసి బయటకు కనిపించకుండా పోవడం జరిగింది.. ఇక కలియుగంలో ఈ స్థలంలో కందుకూరు అనే గ్రామం వెలసింది..





**కోసిగి మండలంలోని తుంగభద్ర నదీ తీరంలో పాత కందుకూరు ప్రాంతంలో వెలసిన శ్రీరామలింగేశ్వరుడికి ప్రత్యేకత నెలకుంది.. అలనాడు శ్రీరాముడు ఇక్కడ విశ్రమించి ప్రతిష్టించిన శివలింగమే శ్రీరామలింగేశ్వరుడిగా ప్రఖ్యాతి చెందుతున్నాడు. ఇక్కడ ఆలయం నిర్మించడంతో పాటు నూతనంగా రథంను సిద్ధం చేసి ఉత్సవాలను జరిపించేందుకు ఆలయ కమిటీ సిద్ధం చేసారు.. ఇందులో భాగంగానే నేడు గురువారం ఇక్కడ ఉత్సవాలను జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేసారు..** 2లో

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీసీ



**్లబనగానపల్లెరూరల్,ఏప్రిల్5,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజకవర్గంలో బుధవారం ప్రవేశించిన శుభసందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి నారా లోకేశ్‌ను కలిసి వారి అడుగుల్లో అడుగులు వేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు.అనంతరం మాజీ ఎమ్మెలే ్య బీసీ జనార్ధన్‌రెడ్డి భోజన విరామ సమయంలో నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి త్వరలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో జరగబోయే యువగళం పాదయాత్ర పై చర్చించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి,ఎమ్మెల్సీ ఫరూక్,శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి,పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి,డోన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి,బనగానపల్లె పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్,నాగేశ్వరరావు యాదవ్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా..ప్రతి నోట జగన్ మాట..

- ఎమ్మెల్యే శ్రీదేవి

**పత్తికొండ,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** ప్రతి ఇంటా..ప్రతి నోట జగన్ మాట..వినిపిస్తుందని ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. బుధవారం ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని పట్టణాలు,మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజలకు జగనన్న సారథ్యంలో వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం,అభివృద్ధి ఫలాలను ప్రతిఒక్కరికి వివరించేందుకు తలపెట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమమే జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం అన్నారు. ఈ నెల 7 నుండి 20వ తేదీ వరకు 14రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. రాష్టానికి మంచి చేయడం కోసం అనుక్షణం పనిచేస్తున్న వైసిపి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాల స్థానంలో వాస్తవాలను సిఎం జగన్ సంక్షేమ రథానికి అడుగడుగునా అడ్డు తగులుతున్న వైనాన్ని ప్రజలకు వివరించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వంపై ప్రజా విశ్వసనీయతను ప్రజా మద్దతుగా భావించి నమోదు చేసేలా పీపుల్స్ సర్వే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల ఇంచార్జ్ లు,జోనల్ కోఆర్డినేటర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్,గాంధీరెడ్డి,పల్లె ప్రతాప్‌రెడ్డి,కేశవ రెడ్డి,శ్రీరంగడు, సోమశేఖర్,హోసూర్ ఎంపిటిసి నెట్టేకల్,కోలంట్ల నాగరాజు,భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సమసమాజ స్థాపనకు కృషి చేద్దాం

: ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ॥6వ జయంతి వేడుకలు
: నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు.
: జయంతి వేడుకలలో కర్నూలు నగర మేయర్, ఎమ్మెల్యే, ప్రజాసంఘాల నాయకులు





**కర్నూలు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు, సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు అన్నారు.బుధవారం కర్నూలు నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డు -5 రోడ్డు జంక్షన్ నందు గల డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, ఆర్డీవో హరి ప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎస్ ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, దళిత, బీసీ, గిరిజన, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేదిక వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, దళిత సంఘాల నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, నగర మేయర్ లు కేక్ కట్ చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతోత్సవం వేడుకలను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎప్పటికంటే ఉన్నతంగా ఇలాంటి ఉత్సవాలను నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. అణగారిన వర్గాల అబ్యున్నతికి కృషి చేసి తన జీవితాన్ని త్యాగం చేశారని, ఆయన ఆశయ సాధనకు సమసమాజ స్థాపనకు మనమందరం కూడా కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొంతమంది వక్తలు మాట్లాడుతూ స్మశానానికి స్థలాలు కేటాయించలేదని దృష్టికి తీసుకువచ్చారని, త్వరలో దీనికి కూడా పరిష్కారం చేస్తామని కలెక్టర్ అన్నారు. మా పరిధిలో ఉన్న ప్రజా సమస్యలన్నీ మేమే పరిష్కరిస్తాం మా స్థాయిలో లేని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం అని కలెక్టర్ అన్నారు.

కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాల అబ్యున్నతికి కృషిచేసిన మహనీయుడుని స్మరించు కుంటూ ఆయన అడుగుజాడల్లో మనమందరం కూడా నడవాలని అన్నారు. ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల పక్షాన నిలబడిందన్నారు. ఏదైతే మహనీయులు కలగన్నారో ఆ కలను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల్లో బడుగు బలహీన వర్గాలఅందరూ ,సామాజికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు వెనుకబడి ఉన్నామని అధైర్యపడకుండా, బాధ పడకుండా ముందడుగు వేయాలన్నారు. ఈ ప్రభుత్వం సంక్షేమం కొరకు దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల ఖర్చు చేస్తుందని ప్రభుత్వం ముఖ్యంగా విద్య మరియు వైద్యం, మహిళ సంక్షేమాలను దృష్టిలో పెట్టుకొని నాడు నేడు కింద పాఠశాలలను అందంగా తీర్చిదిద్ది పేదలందరికీ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మన పాఠశాలలో విద్యను అందించడం జరుగుతుంది వైద్యపరంగా ప్రతి పేదవాడికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులలో కూడ వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలను అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ డాక్టరు బాబు జగ్జీవన్ రామ్ అందరూ సమానంగా ఉండాలని ఎంతగానో కృషి చేశారని అందుకు అనుగుణంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ విధంగా అడుగులు వేయడం జరిగిందన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, కర్నూలు ఆర్ డిఓ హరి ప్రసాద్, సోషల్ వెల్ఫేర్ డిడి ప్రతాప్ సూర్య నారాయణ రెడ్డి, మాజీ మేయర్ బంగి అనంతయ్య, మద్దయ్య, బజారన్న,అనంతరత్నం,రెడ్డిపోగు రాజకుమార్, కైలాష్ నాయక్, చంద్రప్ప, వేల్పుల జ్యోతి, నాగేశ్వరి,రేణుకమ్మ, శ్రీ రాములు,ఔ. సోమ సుందరం, రమేష్ ,సుభాష్ చంద్ర,చిటికల సామేల్, కాసారపు వెంకటేశ్వర్లు,గద్దల సుబ్బయ్య, తూర్పటి మనోహర్,రెడ్డిపోగు విజయ్, రామకృష్ణ ,దారుర్ నరేష్ ,ప్రవీణ్ కుమార్,సుభాకర్ ,మల్లెపోగు రాజన్న, నక్కల మిట్ట శ్రీనివాసులు తదితరులు పాల్గొని.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారిని గురించి కొనియాడారు.

## శ్రీశైలం మల్లన్న సన్నిదిలో మంత్రి అంబటి



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్05,ప్రబాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను బుదువారంనాడు ఏపి బారినీటిపారుదలశాఖ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సమేతంగా శ్రీశైలంకు చేరుకున్నారు.ఆలయ దర్శనార్థం చేరుకున్న వారికి రాజగోపురం వద్ద ఆలయ ఈఓ ఎస్.లవన్న,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకున్నారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు,వేదపండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్ధప్రసాదాలను అందజేసారు.తదుపరి ఆలయ ఈఓ లవన్న శేషవస్రలతో సత్కరించి లడ్డూప్రసాదాలను,శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## శ్రీశైలం జలశయంను సందర్శించిన మంత్రి అంబటి



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల ్05,ప్రబాతవార్త :** శ్రీశైలం జలశయంను ఏపి బారినీటిపారుదలశాఖ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సమేతంగా శ్రీశైలం రిజర్వయర్‌ను పరిశీలించారు.ముందుగా శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లను దర్శించుకోని తదుపరి అక్కడి నుండి శ్రీశైలం డ్యాం వద్దకు చేరుకున్నారు.డ్యాం వద్ద జలశయం ఇంజనీర్లు మంత్రి అంబటికి ఘనస్వాగతం పలికారు.తదుపరి జలశయం స్థితిగతులను పరిశీలించి వివరాలను ఇంజనీర్లును ఆడిగితెలుసుకున్నారు.తదుపరి మంత్రి కుటుంబ సమేతంగా డ్యాం దిగువబాగన గ్యాలిరిని సందర్శించారు.తదుపరి శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రను సందర్శించారు.ఆయన వెంట జలశయం ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.



# మా నమ్మకం నువ్వే జగన్..

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

**ఆలూరు,ఏప్రిల్ 5,ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న అనే భావన ప్రజల నుంచి వచ్చిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం ఆలూరు పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జగనన్న మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం గురించి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి జయరాం మాట్లాడుతూ జగనన్న మా భవిష్యత్తు ఇది ప్రజలందరి మాట ఏప్రిల్ 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం 14రోజుల పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే భావన ప్రజల నుండి వచ్చిందని అందుకే దీనిని కూడా ఈ కార్యక్రమంలో భాగం చేశామని ప్రజల జీవితాల్లో కీలకమార్పు తీసుకురావడం,ప్రతి పేద కుటుంబం తమ కాళ్ల మీద తాము నిలబడే విధంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,మండల కన్వీనర్ వీరేష్,హోళగుంద వ్యవసాయ బోర్డు అడ్వైజరింగ్ చైర్మన్ ఇంగళదహాల్ మల్లికార్జున,కురుకుంద సర్పంచ్ దేవిరెడ్డి,సచివాలయ కన్వినర్లు ఈరన్న,సతీష్, నాయకులు ప్రేమనాథ్ రెడ్డి,రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** బడుగు బలహీనవర్గాల అభున్నతికి కృషిచేసిన మహానీయుడు డా.జగ్జీవన్‌రామ్ అని ఆయన సేవలను స్పూర్తిగా తీసుకొని ఆదర్శంగా నిలవాలని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కన్నారు. బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని ఆయన విగ్రహానికి ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ ్య, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడి ్డ సంక్షేమ శాఖ డిడి చింతామణి, ఎమ్మార్పిఎస్ నాయకులు దండువీరయ్య, మాల మహానాడు నాయకులు మేకల లింగస్వామి, దళిత సమాఖ ్య నాయకులు కొమ్ముపాలెం శ్రీనివాస్, కడియం సాంబశివుడు, వివిధ దళిత సంఘాల నాయకులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం విక్టోరియా రీడింగ్‌రూంలో డిఆర్వో పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి అతిధులు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. బీహార్‌లో జన్మించి బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ఎంతో కృషిచేశారని ఆయనను స్మరించుకుంటు ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడుచుకోవాలని ఎంపీ పిలుపునిచా ్చరు. క్లిష్టపరిస్థితుల్లో ఉన్న బీహార్ రాష్ట్రంలో జన్మించి బడుగుల సంక్షేమానికి కృషిచేసి కృషివలుడుగా పేరొందారని కొనియాడారు. రాజకీయ సుదీర్ఘకాలం 33 సంవత ్సరాల పాటు అన్నిశాఖల్లో మంత్రి పదువులు అలంకరించిన దేశానికి చేసే చిరస్మరణీయం



అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వివక్షతకు గురైన బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషిచేయడమే కాక పిన్నవయసులోనే ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా అనేక పదవులు అలంకరించారని ఆయనను సూ ్ఫర్తిగా తీసుకోవాలన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ పాంషావలి, హస్తకళల డైరెక్టరు సునీతా అమృత్‌రాజు, బిసి సుబ్బరాయుడు, రాముడు, బాలస్వామి, సాంబశివుడు, లక్ష్మన్న, కోలా కళ్యాణ్, బెల్లం రాజ్‌కుమార్, కేదం శ్రీనివాసులు, రాజునాయక్, బాలనాయక్, బాలస్వామి, గుంతనాల గిరి,వైసి పుల్లయ్య, కొమ్ముపాలెం సునీల్, జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎన్ రమేష్ ఎస్ దిలీప్‌రాజు, చిటికెల సలోమీ, మమతారెడ్డి, ఎం శ్రీనివాసులు, మహేశ్వరమ్మ, ఈశ్వరయ్య, అమృత్‌రాజ్, లక్ష్మీ, శోభారాణి, దళిత మహిళా లీడర్ చెన్నమ్మ, ఎస్సీ వెల్ఫేర్ ఎంప్లాయిస్ చింతలయ్య, చింతల మోహన్‌రావు, ప్రసాద్, కొట్టు దాసు ఆనందరావు, గాజులపల్లె నరసయ్యలు పాల్గొన్నారు. ముందుగా జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ ఘనంగా వేడుకలు నిర్వహించారు.

# శ్రీరాముడు ప్రతిష్టించిన శివలింగమే శ్రీరామలింగేశ్వరుడు..

**తరువాయి..** ఇకపోతే ఈ గ్రామంలోని గ్రామానికి పెద్ద మనిషి అంటే ఇప్పటి శరణప్పగౌడ్ పాటిల్ పూర్వీకులు తమ ఇంటిలోని ఒక ఆవును వారి ఇంటి ఆవరణం కట్టివేసారు..ఈ ఆవు ఇంటి ఆవరణంలోని పేడ దిబ్బ మీదకు వెళ్లి ప్రతి రోజు తనంతట తానే పాలు వదిలేది.. ఇది చూసిన ఇంటి యజమాని, గ్రామపెద్దలు, గ్రామస్తులు ఎంతో ఆశ్చర్యం చెందారు..ఆవు పాలు విడుస్తున్న చోట ఏదో మహత్తు ఉందని గ్రహించి ఆవు పాలు వదులుతున్న ప్రాంతంలో గునపాలతో తవ్వగా శ్రీరాముడు ప్రతిష్టించిన శివలింగం కనిపించింది.. ఈ శివలింగాన్ని ఎంతో భక్తితో బయటకు తీసి అదే ప్రాంతంలో ఒక ఆలయాన్ని నిర్మించారు.. ఈ శివలింగాన్ని శ్రీ రామచంద్రుడు ప్రతిష్టించాడని దీనిని శ్రీరామలింగేశ్వర స్వామి అనే పేరుతో భక్తులు పూజలు చేస్తు వస్తున్నారు.. వారి భక్తికి మెచ్చి శ్రీరామలింగేశ్వరుడు వారి కోర్కెలను నెరవేరుస్తూ మహిమాన్విత దేవుడుగా ప్రసిద్ధికెక్కాడు,, ఈ నేపథ్యంలో ఈ ఆలయ అభివృద్ధికి ఒక కమిటీని ఏర్పాటు చేసి వారి ద్వారానే ఇక్కడ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.. కాగా ఈ గుడికి సంబందించి నిరుడు నూతనంగా రథంను కూడా సిద్ధం చేసారు.. ఇందులో భాగంగా గురువారం ఉదయం రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణంతో పాటు ఉచ్చాయ ఉత్సవం జరిపించాలని సంకల్పించి ఇక్కడ అతిరథమహారథుల సమక్షంలో ఈ కార్యక్రమాలను నిర్వహించేందురు ఏర్పాట్లు చేసారు.. ముఖ్యంగా ఈ రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఉన్న తుంగభద్ర నదిలో జలాభిషేకం చేసేందుకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ప్రతి శ్రావణమాసంలో ఇక్కడి వస్తుండడంతో ఈ ప్రాంతానికి ఎంతో మహత్తు ఏర్పడినట్లు ఆలయ పెద్దలు చెబుతున్నారు.. ఇక ఈ కార్యక్రమాలు వీరతపస్వీ వీరభద్ర శివాచార్య మహాస్వామి, అభినవ మహంత మహాస్వామిల చేతుల మీదుగా ఈ మహోత్సవాలు నిర్వహించబడునని కమీటీ కార్యదర్శి బెట్టన్నగౌడ్ తెలిపారు.. అంతేకాక ముఖ్య అతిథులుగా మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి, సీతారామిరెడి , ప్రదీప్‌రెడ్డి, ధరణీధర్‌రెడ్డి, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, రాయచూరు ఎంఎల్ఎ శివరాజ్ పాటిల్, రాయచూరు గ్రామీణ ఎంఎల్ఎ బసన్నగౌడ్ దద్దల, అఖిల భారత వీరశైవ మహాసభ ఉపాధ్యక్షులు మీర్జాపూర్ చంద్రశేఖరప్పగౌడ్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు..కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావలెనని ఆలయ కమిటీ సభ్యులు కోరారు..

# హత్య కేసును చేధించిన కౌతాళం పోలీసులు



**ఆదోనిటౌన్, ఏప్రిల్05, ప్రభాతవార్త ;** మసీదు స్థలం వివాదంలో కౌతాళం మండలం హాల్వి గ్రామానికి చెందిన పింజారి హుసేన్‌ను హత్య చేసిన కేసును కౌతాళం, కోసిగి పోలీసులు మూడు రోజుల్లోనే చేధించారు. బుధవారం ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఐదు సెల్‌ఫోన్‌లు, రెండు బైకులు, మూడు హత్యకు ఉపయోగించిన వేటకొడవళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు స్థానిక డీయస్పీ కార్యాలయం వద్ద హత్య చేసిన ఐదుగురిని, స్వాధీనం చేసుకున్న ఐదు సెల్‌ఫోన్‌లు, రెండు బైకులు, మూడు వేటకొడవళ్లను మీడియాకు చూపించి డీయస్పీ వినోద్‌కుమార్ మీడియాకు వివరాలు వెల్లడించారు. హాల్వి గ్రామానికి చెందిన పింజారి హుసేన్‌బాషా అదే గ్రామంలో ప్రభుత్వ వైన్‌షాపు నందు సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. అలాగే గత పది సంవత్సరాలుగా మౌలాలిదొడ్డి మసీదు కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అయితే ఆ మసీదు యొక్క స్థలం విషయంలో మసీదు కమిటీ వారికి ఆ గ్రామానికి చెందిన ప్రస్తుతం ఆదోనిలో నివాసముంటున్న లక్ష్మీనారాయణ కుమారులు రవి, నరేష్, రాజశేఖర్‌లకు గత 20 సంవత్సరాల నుంచి మసీదు స్థలంలో కోర్టు కేసులు, సివిల్ తగాదాలు ఉన్నాయని చెప్పారు. మొదటగా జూనియర్ సివిల్ కోర్టులోనూ, ఆదోని సివిల్ ప్రిన్సిపాల్ కోర్టులో అప్పీల్ వేసినా కూడా ఈ స్థలంపై వేసిన కేసులు డిస్మిస్ అయ్యాయని చెప్పారు. దీంతో రవి, నరేష్, రాజశేఖర్‌లు కేసులు రెండు చోట్ల డిస్మిస్ కావడంతో దీనికంతటా కారణణగా హుసేన్‌బాషా అని, అతనిపై పగ పెంచుకున్నారు. అతనిని చంపితే ఆనీ ఈ మసీదు స్థలం తమకు రాదని, చంపేందుకు వారి దగ్గర బంధువులైన నిరంజన్, మూలింటి సతీష్‌తో పథకం పన్నారని తెలిపారు. హుసేన్‌బాషా కదలికను నిఘా ఉంచారు. ప్రతిరోజూ రాత్రి భోజనం చేస్తూ వాకింగ్ వెళ్తున్నాడని తెలుసుకున్నారు. హుసేన్‌బాషా, పింజారిరాజులు కలిసి హాల్వి గ్రామంలోని వల్లూరు క్రాస్ రోడ్డు వద్ద వాకింగ్ చేస్తుండగా హాల్వి గ్రామానికి చెందిన వారి బంధువులైన నిరంజన్, కోడుమూరు పట్టణానికి చెందిన మూలింటి సతీష్ ఇచ్చిన పక్కా సమాచారం మేరకు ఆ ప్రాంతానికి వచ్చి హుసేన్‌బాషాపై రాజశేఖర్ కళ్లల్లో కారం కొట్టారు. రవి, నరేష్‌లు హుసేన్‌బాషా మెడపై, చేతులపై అతి కిరాతకంగా నరికి చంపారని తెలిపారు. వెంటనే వారు బైకుపై కర్ణాటక వైపు వెళ్లిపోయారన్నారు. రవి, నరేష్, రాజశేఖర్ కళ్లల్లో కారం కొట్టి హత్య చేస్తే బంధువులైన నిరంజన్, మూలింటి సతీష్‌లు నిందితులకు సపోర్టు తెలుపుతూ హుసేన్‌బాషా కదలికలను తెలియజేస్తూ ఉండేవారన్నారు. ఈ ఐదు మంది ముద్దాయిలు కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా శిరుగుప్ప తాలూకాలో ఉంటూ అక్కడి నుంచి కేసుకు బెయిల్ కోసం ఆదోనికి లాయర్‌ని కలవడానికి వస్తుండగా పక్కా సమాచారం మేరకు కోసిగి సీఐ ఎరిషావలి, కౌతాళం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి బృందాలు అరెస్టు చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఐదు సెల్‌ఫోన్‌లు, రెండు బైకులు, మూడు వేటకొడవళుల స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మూడు రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో కేసును చేధించిన కోసిగి, కౌతాళం పోలీసు బృందాలను, సీఐ ఎరిషావలి, ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డిని డీయస్పీ వినోద్‌కుమార్ అభినందించారు. ఎస్పీ సిద్ధార్థకౌశల్ వద్దకు రివార్డు కోసం పంపుతున్నట్లు చెప్పారు. గ్రామాల్లో సివిల్, భూతగాదాలు ఉంటే కోర్టుల ద్వారా పరిష్కరించుకోవాలే తప్పా చట్టవ్యతిరేకమైన పనులు గానీ, హత్యలు గానీ చేస్తే చర్యలు తప్పవని డీయస్పీ హెచ్చరించారు.

# వైయస్ఆర్ ఆసరాతోనే మహిళల అభివృద్ధి

**- పొదుపు మహిళలకుచెక్కును అందచేసిన ఎంఎల్ తొగూరుఆర్థర్**



**పాములపాడు,ఏప్రిల్5,ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం నవరత్నాల్లో బాగంగా ప్రవేశపెట్టిన వైయస్ఆర్‌తోనే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని ఎంఎల్ఏ తొగూరుఆర్థర్ తెలిపారు.బుధవారం మండల కేంద్రమైన పాములపాడులో జరిగిన వైయస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎంఎల్ఏ ముఖ్యఅతిథిగా హాజరై పొదుపు మహిళలకు చెక్కును అందచేశారు.మాజి ఉపరాష్ట్రపతి బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలువేసి ఎంఎల్ఏ ఘన నివాళ్లు అర్పించారు.ఎంఎల్ఏ మాట్లాడుతూ వైయస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినతరువాత అర్హులైన ప్రతి ఒక్కలబ్ధిదారుడికి సంక్షేమపథకాలు అందుతున్నట్లు తెలిపారు.మహిళలసంక్షేమం కోసం వినూత్నరీతిలో దేశంలో ఎక్కడాలేని విధంగా పలు సంక్షేమ కార్యక్రమాలను వైయస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ అమలు చేస్తున్నట్లు తెలిపారు.పేదప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎంఎల్ఏ కొనియాడారు.కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడివో సుమిత్రమ్మ,డిప్యూటి తహసిల్దార్ వెంకటరమణ,మండల విద్యాధికారి బాలాజినాయక్,వైస్ ఎంపిపి కొండా వరలక్ష్మి,రాష్ట్ర వడ్డెరకార్పోరేషన్ డైరక్టర్ రామసుబ్బయ్య,వైకాపా నాయకులు కో-ఆప్టెడ్ మెంబర్ ముర్తుజావలి,వెంపెంట సింగిల్‌విండో చైర్మన్ వెంకటరమణారెడ్డి,చౌడయ్య,ముడియాల వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుపై దేశభవిష్యత్తు

**- విద్యలో విప్లవాత్మకమైన మార్పులు -విద్యాప్రదాత జగన్‌రెడ్డి**

**- రూ.2.24 కోట్ల అభివృద్ధి పనులు**



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పట్టణంలో రూ.2.24 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. పట్టణంలోని రెండవ వార్డు, 5, 11 వార్డుల్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజి కాల్వలను ప్రారంభించారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల పట్టణ అభివృద్ధి ధే ్యయంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వం అధికారం చేపట్టినాటి నుంచి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అభివృద్ధి లేదని ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అసత్య ప్రచారం నమ్మొద్దన్నారు. చేసిన అభివృద్ధి పనులను ప్రతిపక్ష నేతలు చూడాలని హితువు పలికారు. పట్టణంలోని ఖాదరబాదర నరసింగరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు గాను రూ.94 లక్షలతో నూతన తరగతి గదులు, టాయిలెట్స్ నిర్మాణం, మరమ్మతులను చేపట్టే కార్యక్రమానికి భూమిపూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. భావితరాల భవిష్యత్తుకు వైసీపీ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. టిడిపి వారు ఓటు రాజకీయాలుచేస్తున్నారని విమర్శించారు. కొన్ని పత్రికలు తప్పుడు ప్రభుత్వంపై తప్పుడు రాతలు రాస్తున్నాయని నేడు చేపట్టిన నాడు చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలకు సమాచారం అందించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ విద్యపై ప్రత్యేక దృష్టిసారించి విద్యాప్రదాతగా నిలిచారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు నాడు నేడు ద్వారా రూపురేఖలు మార్చారని తెలిపారు. విద్యతో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. నియోజకవర్గంలో మెడికల్ కళాశాల, ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ, ఏపీ మోడల్ స్కూల్ నూతన భవన నిర్మాణాలు, పార్కులు, డ్రైనేజి కాల్వల అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టామన్నారు. తాము చేస్తున్న అభివృద్ధి కార్య క్రమాలు చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ పాంషావలి, బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, కౌన్సిలర్లు సాధిక్, ఆరీఫ్, తమీమ్ తదితరులు పాల్గ్ ్నారు.

-జగనన్న మానమ్మకం నీవే: జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం నీవేనని నంద్యాల శాసన సభ ్యలు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం జగనన్న మా భవిష్యత్తు పోస్టర్‌ను అవిష్కరించారు. కార్యక్రమంలో వైసీపీ కౌని ్సలర్లు, నాయకులున్నారు.

# ఈనెల 7 నుంచి జగనన్నే మా భవిష్యత్తు

**- ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలి - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**్లబనగానపల్లె,ఏప్రిల్5,ప్రభాతవార్త:** ఈనెల 7వ తేది నుండి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.బుధవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శుక్రవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు,పార్టీ ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగానే బనగానపల్లె నియోజకవర్గంలో 7న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం తన ఆధ్వర్యంలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.గ్రామ సచివాలయ పరిధిలో గల ముగ్గురు కన్వీనర్లు,వలంటీర్లు,గృహసారథులు అందరు కలిసి ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ఆ కుటుంబ సభ్యులకు 10 నుండి 15 నిమిషాల సమయాన్ని కేటాయించి వారికి సవివరంగా తెలియజేయాలన్నారు.అన్ని అర్హతలు ఉండి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఎవరికైనా అందనివారు ఉంటే వారికి కూడా ఈనెల 13వ తేదిన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ద్వారా గ్రీవెన్స్ ద్వారా నేరుగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తెలియజేయడం జరుగుతుందని చెప్పారు.ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆ కుటుంబ సభ ్యల మొబైల్ నంబర్‌తో 8296082960 అనే నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని సూచించారు.2024 సంవత్సరంలో మళ్లీ మన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావాలంటే జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి కుటుంబ సభ్యుడు ఏయే ప్రభుత్వ సంక్షేమ ఫలాల లబ్ది పొందారో వారికి తెలియజేయాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ కార్యకర్తల మీద,గృహసారథుల మీద ఉందన్నారు.వారికి లబ్దిపొందిన ప్రభుత్వ సంక్షేమ ఫలాలు తెలియజేసినప్పుడే వారు మళ్లీ వైఎస్సార్‌సీపీకి ఓటు వేయడం జరుగుతుందని కాబట్టి ఈ కార్యక్రమాన్ని గ్రామ సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు,వలంటీర్లు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడి ్డ తెలిపారు.మళ్లీ ముఖ్యమంత్రిగా మన జగనన్న అధికారం చేపట్టేంతవరకు కూడా మనం ఒక యుద్ధంలో సైనికుల వలే పోరాటం చేయాల్సిన అవసరం ఆసన్నమైందని కాబట్టి ప్రతిఒక్కరు జగనన్న గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ నాయకులతో కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి,వైసీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్ ఉసేన్,సైకిల్‌షాప్ మహబూబ్ వలి,రామవరం గ్రామ సర్పంచ్ మనోహర్ యాదవ్,జోళదరాశి శంకర్‌రెడ్డి,గులాంనబీపేట రాఘవరెడ్డి,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఖాసీంసాహెబ్ ఉరుసు

**కౌతాళం, ఏప్రిల్05, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలోని గ్రామ శివారులోని పొలంలో వెలిసిన శ్రీశ్రీ ఖాసీంసాహెబ్ దర్గాలో బుధవారం ఉరిసె షరీఫ్ దర్గా పెద్దలు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో దర్గా ప్రాంగణం కిటకిటలాడింది.

# బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహానీయుడు జగ్జీవన్ రామ్

**ఆలూరు రూరల్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని సర్పంచ్ మోహన్‌రాజు,వైస్ ఎంపిపి శ్రీరాములు,టిడిపి మండల కన్వీనర్ అశోక్‌యాదవ్,వైస్ సర్పంచ్ రంగన్నలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రజలకు లభించిన అమూల్య రత్నం బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ మహోన్నత నాయకత్వం,వ్యక్తిత్వం,సేవా భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థకు మహాబలాన్ని చేకూర్చాయన్నారు. ఆయనను స్మరించుకోవడమంటే దేశ స్వాతంత్ర్యం,సామాజిక ఉద్యమ ప్రాంగాణాన జరిగిన,ఉప్పొంగిన,రోజ్య,సమోన్నత ఘట్టాలను గుర్తు చేసుకోవడమేనన్నారు. భారత రిపబ్లిక్ తొలి లోక్‌సభ 1952లో ప్రవేశించినా జగ్జీవన్ రామ్ వరుసగా ఎనిమిది సార్లు గెలిచారన్నారు. 33సం॥లు కేంద్రమంత్రిగా,దేశ ఉప ప్రధానిగా దేశంలో ప్రజారాజ్య నిర్మాణానికి నిరంతరం కృషి సాగించారన్నారు. ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. మహానీయుల అడుగుజాడల్లో ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరి వెంకన్న,ఆనంద్,కేశన్న తదితరులున్నారు.

# శ్రీస్వామిఅమ్మవార్లకు దవనోత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్05,ప్రభాతవార్త :** ప్రతి సంవత్సరం చైత్ర పౌర్ణమిరోజు సాయంకాలాన స్వామిఅమ్మవార్లకు దవనోత్సవాన్ని సమర్పించడం సంప్రదాయం.చైత్రపౌర్ణమి సందర్భంగా బుదువారంనాడు సాయంకాలం దవనోత్సవం జరిపించబడుతుంది.ఈ కార్యక్రమంలో సంప్రదాయాన్ని అనుసరించి ఆలయ రాజగోపురానికి ఎదురుగా అగ్నిప్రతిష్టాపన చేసి ఆజ్యం,దవనం,గుగ్గిలం,ఆహుతిగా వేసి శ్రీస్వామిఅమ్మవార్లకు ధూపసమర్పణ చేయబడుతుంది.ఈ దవనోత్సవంలో ముందుగా లోక కల్యాణాన్నికాంక్షస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని ఎఠిస్తారు.తరువాత శాస్త్రోక్తంగా అగ్నిప్రతిష్టాపనాది కార్యక్రమాలు జరిపి ధూపసమర్పణ చేయబడుతుంది.కాగా ప్రతి సంవత్సరం ఈ దవనోత్సవంలో మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి అదిక సంఖ్యాలో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ లవన్న,అర్చకస్వాములు,అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న వాల్ పోస్టర్లు విడుదల చేసిన ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు. ఏప్రిల్05 ప్రభాతవార్త:** జగననేన్న మాభవిష్యత్ కార్యక్రామని విజయవంతము చేయాలని ఎమ్మెల్యే ఎర్రకోట చేన్నకేశవరెడ్డి అన్నారు. బుదువారం సా ్థనిక ఎమ్మెల్యే స్వగృహం నందు విలేకర్ల సమావేశాని ఏర్పటుచేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 7వ తేది నుండి 14వ తేది వరకు నిర్వహించే జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమంలో నియోజకవర్గ సచివాలయ కన్వీనర్లు గృహా సారధులు, పార్టీ నాయకులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. అదేవిధంగా గడప గడపకు వెళ్ళి ప్రభుత్వ పనితీరు పథకాలును వివరించాలని గత ప్రభుత్వం చేసిన వైఫల్యాలను వివరించి ప్రజా మద్దతును జగన్‌కు అందించాలని వారిని కోరాలని అలగే ప్రజల ఇబ్బందులు తెలుసుకోని వాటిని వెంటనేపరిశీలించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మన్ నజీర్అహ్మద్, జెసిఎస్ కన్వీనర్లు బంగి శ్రీరామ్, షబ్బిర్ ఆహ్మద్, చంద్‌బాషా తదితరులు పాల్గోన్నారు.

# ఈనెల 13 నుంచి కర్నూలు జిల్లాలో లోకేష్ పాదయాత్ర ప్రారంభం



**నంద్యాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

టిడిపి యువ నాయకులు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రస్తుతం అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో కొనసాగుతుంది. బుధవారం భోజన విరామ సమయంలో నారా లోకేష్‌ను టిడిపి పోల్యూట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలు కలిసి జిల్లాలోని పాదయాత్ర ప్రణాళికకు లోకేష్‌తో చర్చించారు. ఈనెల 13 నుంచి పాదయాత్ర ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రారంభం కానున్న సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పాదయాత్ర కొనసాగే విధంగా రూట్‌మ్యాప్‌ను తయారుచేయాలని అదేశించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఆధోని, ఆలూరు, పత్తికొండ, కర్నూలు, ఎమ్మిగనూరు, మంత్రాలయంలతో పాటు నంద్యాల జిల్లాలోని శ్రీశైలం, నందికొట్కూరు, బనగానపల్లె, పాణ్యం, ఆళ్లగడ్డ, నంద్యాల, డోన్ నియోజకవర్గాల పరిధిలోని ప్రతిగ్రామాన్ని నియోజకవర ్గ హెడ్‌క్వార్టర్‌లో ప్రసంగించే విధంగా నివేదిక తయారుచేసి నివేదిం చాలన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గెలుపుకు ఈ ప్రాంత ప్రజలు చేపట్టిన కృషికి వారికి కృతజ్ఞతలు తెలిపేందుకు మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో పర్యటించాలని నాయకులు కోరారు. వైసీపీ ప్రభుత్వంపై ఇప్పటికే 90 శాతం ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని ఈ పాదయాత్ర వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కూడ మార్పు తెచ్చి టిడిపి గెలుపుకు ప్రతిఒక్కరం కృషిచేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు తిరిగి అధికారంలోకి రావాలంటే ఐక్యమత్యంతో కృషిచేసి ఉమ్మడి కర్నూలు జిల్లాలో అన్నిసీట్లను టిడిపి అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.

# ఘనంగా బాబుజగ్జీవన్ రామ్ జయంతి

**మద్దికెర,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో అంబేద్కర్ నగర్ నందు,గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండారు సుహాసిని,రాష్ట్ర ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు,డిఎస్ శ్రీనివాస్‌యాదవ్,ఎంపిటిసిలు గద్దల ఆంజనేయులు,రామకృష్ణలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకమునుపే బాబుజగ్జీవన్ రామ్ ఎస్‌సి,ఎస్‌టిల కోసం ప్రత్యేకంగా పోరాటం చేసిన మహానీయుడని తన బాల్యం నుండే దళితుల కోసం పోరాడిన వ్యక్తి అని పేర్కొన్నారు. తను రాజకీయంగా 50సం॥ల కాలవ్యవధిలో అత్యధికంగా మంత్రిగా చేసిన వ్యక్తి మరియు అధిక మంత్రి పదవులు,ఉప ప్రధాని ఎవరైనా ఉన్నారంటే అది జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సలహాదారు బండార సలహాదారులు అంజి, ఎమ్మార్పిఎస్ నాయకుడు రాఘవేంద్ర,జైభీమ్ నాయకుడు గద్దల రాజు,గద్దల చిన్న ఉలిగప్ప,ఆంజనేయులు,మల్లేష్,రాము,విజయ్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతిని శాంతియుతంగా జరుపుకోండి

**- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్,కర్నూలు సబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్**

**హొళగుంద,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** నేడు మండల కేంద్రమైన హొళగుందలో జరుగనున్న హనుమాన్ జయంతిని ప్రతిఒక్కరు ప్రశాంతంగా,శాంతియుతంగా జరుపుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్,కర్నూలు సబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్‌లు అన్నారు. బుధవారం హొళగుందలోని హనుమాన్ దేవాలయాన్ని,పెద్ద మసీదును సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిఒక్కరు కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలని సూచించారు. రంజాన్,హనుమాన్ జయంతి పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మండల ప్రజలకు హనుమాన్ జయంతి,రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ వినోద్‌కుమార్,సిఐ ఈశ్వరయ్య,సెబ్ సిఐ వెంకట్,హొళగుంద,హాలహర్వి ఎస్ఐలు అబ్దుల్ జహీర్,విజయ్‌కుమార్,ఆర్ఐ దినోజ్ కుమారన్ తదితరులున్నారు.

# ్డవిశేషంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్05,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానంలో ఉదయానికి చైత్రశుద్ధ పౌర్ణమి ఘడియలు రావడంతో బుదువారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.ఆ తరువాత విశేషంగా అమ్మవారికి అష్టోత్తరం,త్రిశతి,ఖడ్గమాల,సహస్రనామపూజలు,స్వామివారికి సహస్రనామార్చన జరిపించబడింది.చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

# ఘనంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతి

**- జగ్జీవన్‌రామ్‌కి ఘనమైన నివాళి...**

**గడివేముల, ఏప్రిల్05, ప్రభాతవార్త ;**

భరతమాత ముద్దుబిడ్డ, భారతదేశ అమూల్యరత్నం, సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషిచేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని, సమసమాజ స్థాపనకు కృషిచేసిన మహాయోధుడు డా.బాబుజగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గడివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి హెచ్ఎం కళ్యాణ్‌సెబాస్టియన్ మాట్లాడుతూ 1946 నుంచి 1960 సంవత్సరం వరకు దాదాపు 34 సంవత్సరాల సుధీర్ఘకాలంలో భారతదేశంలో కేంద్ర మంత్రి పదవులు నిర్వహించిన వ్యక్తిగా, కుల వివక్షతపై నిరంతర కృషి చేసిన కృషీవలుడు డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ అని చెప్పారు. ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రతిఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాదర్‌బాషా, లక్ష్మణ్‌కుమార్, నాగన్న, దస్తగిరమ్మ, షాహిదా, హేమేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలే మహారాణులు..!



**తుగ్గలి,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మహిళలందరు ఆర్థిక అభివృద్ధి సాధించి పురుషులతో సమానంగా ఎదగాలన్నదే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశ్యమని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని జొన్నగిరి పాఠశాల ప్రాంగణంలో బుధవారం జ్యోతి మండల మహిళా సమైక్య ఏపిఎం రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా 3వ విడత చెక్కు పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక వైసిపి నాయకులు,వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప,గుంత రఘు,వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గుంత దేవి,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సోమశేఖర్‌రెడ్డి,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే స్వాతంత్ర్య సమరయోదుడు దళిత తొలి ఉప ప్రధాని నవ సమాజ స్థాపనకు కృషి చేసిన కృషివలుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి, జొన్నగిరి,ఎర్రగుడి,పగిడిరాయి గ్రామాలతో పాటు మరిన్ని గ్రామాలకు చెందిన ద్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మహిళలనుద్దేశించి ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి కావడంతో ప్రభుత్వం ఏర్పడిన నాటినుండే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేశారన్నారు. మండలంలో 6914మంది ద్వాక్రా మహిళలకు మూడో విడత వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రూ.3.82కోట్ల మేర రుణమాఫీ చేశారన్నారు. మహిళల సంక్షేమంతోనే సమాజం బాగుంటుందని నమ్మిన సిఎం వారి ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మహిళలకు చెక్కును పంపిణీ చేసి సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పులికొండ నాయక్,ఎంపిపి ఆదెమ్మ,వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి,సహకార సంఘం అధ్యక్షులు విజయలక్ష్మి,వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ వైసిపి మండల కన్వీనర్ జిట్టా నాగేష్,ఎర్రగుడి రామచంద్రారెడ్డి, రాతన మోహన్‌రెడ్డి,రాంపల్లి నాగభూషణంరెడ్డి, రంగనాథరెడ్డి,తుగ్గలి శేఖర్‌రెడ్డి,అట్లా గోపాల్‌రెడ్డి, బొందిమడుగుల ఈశ్వర్‌రెడ్డి,మధుయాదవ్, రామకొండ చంద్రశేఖర్ రెడ్డి,రాంపురం కమల్, రాంపల్లి సర్పంచ్ మునీంద్ర,నారాయణ నాయక్,గంగాధర్,ఓబులేష్,గోవిందరాజులు,హుసేన్ సాహెబ్,చెన్నంపల్లి సుంకన్న,సుభాన్,జొన్నగిరి పక్కీరప్ప,దివాకర్ తేరప్ప,ఫీల్డ్ అసిస్టెంట్ సుంకప్ప,రాము నాయక్,బాబు నాయక్,ఆర్ఐ సుధాకర్‌రెడ్డి,విఆర్ఓ కిరణ్,ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,సిసిలు రవికుమార్,శేఖర్ ఆచారి, ఆంజనేయులు,కరింభాష,ఆంజనేయులుతో పాటు నాయకులు,కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి,జొన్నగిరి ఎస్ఐ రామాంజనేయులు పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## అగ్నిప్రమాదానికి గురైన పశువులను పరిశీలించిన ఎడిఏ డాక్టర్ రామాంజనేయ నాయక్

**పగిద్యాల, ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** పగిద్యాల తెలుగు శేఖర్‌కు చెందిన ఎద్దులు అగ్నిప్రమాదానికి గురికావడం జరిగింది.దీంతో పశుసంవర్ధకశాఖ సహాయసంచాలకులు డాక్టర్ రామాంజనేయ నాయక్ బుధవారం అగ్నికి కాలిన ఎద్దులశరీరాలను పరిశీలించి అందుకు సంబంధించి రూ. 50వేలు విలువచేసే మందులను అందజేసి చికిత్స నిర్వహించారు. సహాయ సంచాలకులు సంఘటన గురించి పై అధికారుల దృష్టికితీసుకెళ్లి సహాయక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే 1962 మొబైల్ ఫోన్ చేయడంతో పశుసంచార వాహనంలో సిబ్బంది వచ్చి చికిత్స అందించడంతో పాటు రైతుకు ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర హుసేన్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**కొత్తపల్లి,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్పి కార్యాలయంలో మాజీ ఉపప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు.ఈ సంధర్భంగా నాయకులు కరె.నాగరాజు, రాజు మాట్లాడుతు భారత తొలి ఉపప్రధానిగా దళితుల అభివృద్ధి కొరకు కృషి చేశాడని, రాజకీయాలలో తన దైనశైలిలో పని చేసి గుర్తింపు పొందిన మహానాయకుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.టి.సి.శ్రీనివాసరెడ్డి, నాగన్న, మద్దిలేటి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ 115వ జయంతి

**హొళగుంద,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో బుధవారం బాబుజగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబుజగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ సామాజిక,సమానత్వం కోసం పోరాడిన యోధుడు డాక్టర్ జగ్జీవన్ రామ్ అన్నారు. ఒక వైపు స్వేచ్ఛాయుత భారతావణి కోసం పోరాడుతూనే మరోవైపు సామాజికత,సమానత్వం కోసం విశ్రమించకుండ సమరశంఖం పూరించిన విప్లవయోధుడు డాక్టర్ జగ్జీవన్ రామ్ అన్నారు. భారతదేశ మాజీ ఉప ప్రధాని,స్వాతంత్ర్య సమరయోధుడు, దళితుల హక్కుల కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి,అహింస మూర్తి రాజ్యాంగ సభ సభ్యులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. అలాగే బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి,వైసిపి నాయకులు దొడ్డబసప్ప,రహంతుల్లా,పంచాయతీ సిబ్బంది వెంకటేష్,వీరభద్ర తదితరులున్నారు.

## నేడు బలుగోట బసవేశ్వర స్వామి రథోత్సవం

**హాలహర్వి,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని విరుపాపురం గ్రామంలో గురువారం శ్రీ బలుగోట బసవేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాలకు ముందు స్వామి వారికి ఆకుపూజ,పంచామృతాభిషేకం,పాలాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం స్వామి వారికి మంగళారతులు,కుంభాభిషేకం,పల్లకి సేవ తదితర పూజలు నిర్వహిస్తారు. అనంతరం రథోత్సవానికి పూజలు చేసి రథాన్ని ఎదురు బసవన్న దేవాలయం వరకు లాగి అక్కడ బసవన్నకు ప్రత్యేక పూజలు చేసి తిరిగి రథాన్ని యధాస్థానానికి చేరుస్తారు. ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రామ సర్పంచ్ మోక సిద్దమ్మ,వైసిపి నాయకులు మోక మల్లికార్జునలు తెలిపారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

**మంత్రాలయం,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** ననియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహశిల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అదేవిధంగా జైభీం ఎంఆర్‌పిఎస్,ఏపి ఎంఆర్‌పిఎస్,కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సమాజ శ్రేయసను స కొరకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిటి రాఘవేంద్ర,విఆర్ఓలు నరసప్ప,భీమయ్య,జయరాజు,హనుమన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌పై కేసు నమోదు

**ఆదోని రూరల్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగలాపురం గ్రామ సర్పంచ్ కోటా పరమేష్ మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తాలుక ఎస్ఐ గోపాల్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాగలాపురం గ్రామానికి చెందిన గొర్ల చిన్న ఉచ్చీరప్ప తన గ్రామంలోని మహమ్మద్ చికెన్ షాపు దగ్గర పోతుండగా అదే గ్రామానికి చెందిన ఆంజనేయ పాతకక్షలు మనసులో పెట్టుకుని ఫిర్యాది గొర్ల చిన్న ఉచ్చీరప్పపైన దాడి చేశారన్నారు. అడ్డువచ్చిని ఫిర్యాదు భార్య ఉరుకుందమ్మను కూడా సర్పంచ్ కోటా పరమేష్,వీరేష్‌లు నానా దుర్బాషలాడడంతో గొర్ల చిన్న ఉచ్చీరప్ప నా భార్యను ఎందుకు తిడుతున్నారని ప్రశ్నించగా కోటా ఆంజనేయ,సర్పంచ్ కోటా పరమేష్,వీరేష్‌లు ముగ్గరు కలిసి ఉచ్చీరప్పను కాళ్లు,చేతులతో కొట్టి దాడి చేయడం జరిగిందన్నారు. ఉచ్చీరప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోటా ఆంజనేయ,సర్పంచ్ కోటా పరమేష్,వీరేష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## నూతన పాలక మండలి నియామకం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**మద్దికెర,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరవలి గ్రామం నందు గల శ్రీ రంగనాథ స్వామి దేవస్థానమునకు నూతన పాలక మండలి నియామకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆలయ నిర్వాహణ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈఎన్‌డిడబ్ల్యు-ఏడిఎంఎన్ఓఎంఐ ఎస్‌సి/69/2023-జెఏ(ఏఎస్)-ఈఎన్‌డిటిఎస్‌కెఎన్‌ఎల్ ఉప కమీషనర్,దేవాదాయ శాఖ కర్నూలు వారి నోటీసు ఉత్తర్వుల మేరకు శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంకు నూతన పాలకమండలి నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆసక్తి గల అభ్యర్థులు ఎవరైనా దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు దేవస్థాన కార్యాలయం నందు లేదా కమీషనర్,దేవాదాయ శాఖ కర్నూలు వారి కార్యాలయం నందు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఆలూరు,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ముత్యాల గాదిలింగ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బండారి ఉచ్చురంగ,ఆలూరు మండల నాయకుడు శేఖర్,బిసి నాయకుడు మల్లయ్య,హులేబీడు గ్రామ అధ్యక్షుడు ఈరప్ప,ఆలూరు టౌన్ నాయకుడు బాబు,పెద్దహోతూరు నాయకుడు నరసప్ప,శివ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు బాబుజగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడవాలి



**హాలహర్వి,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు బాబుజగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడవాలని తహశీల్దార్ మల్లికార్జున స్వామి అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూజలు చేసి నివాళి అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బాబుజగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారితో ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమాన్ని ప్రారంభించిన మొట్టమొదటి వ్యక్తి జగ్జీవన్ రామ్ అని అన్నారు. అలాగే బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బ్రిటీష్ వారితో ఎన్నో పోరాటాలు చేశారని ఆయన తెలిపారు. కావున ప్రతిఒక్కరు జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మల్లేష్,విఆర్ఓ రామాంజనేయులు,ఆర్ఐ రామారావు తదితరులున్నారు.

## కంజుమర్ రైట్స్ అర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కౌశిక్ శర్మ

**కల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** కంజుమర్ రైట్స్ అర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కౌశిక్‌శర్మ నియామకం జరిగింది. ఈమేరకు బుధవారం సిఆర్ఓ ఇండియా ఆంధ్ర ప్రదేశ్‌కు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యకార్యాలయం (విజయవాడ)లో కౌశిక్ శర్మకి సిఆర్ఓ నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నవీన్ అగర్వాల్ అదేశాల మేరకు సిఆర్ఓ నేషనల్ ఉపాధ్యక్షులు గట్టు శ్రీనివాస్ చేతుల మీదుగా కౌశిక్ శర్మ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం సిఆర్ఓ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, జిల్లా సభ్యులు నాగరాజు, శ్రీధర్‌రెడ్డి, విజయకృష్ణా,బసవరాజు, శివ, మహేష్, దిలీప్‌కుమార్, మల్లిఖార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు జాతి ఎద్దుల పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా

**బండిఆత్మకూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండలంలోని సంతజూటూరు గ్రామంలో అఖిల భారత ఒంగోలు జాతి బండలాగు ఎద్దుల పోటీలను సొసైటి వైస్ చైర్మన్ కొంగిస శివశంకర్, భూమా రఘునాథ్‌రెడ్డి, మాజీ విద్యాకమిటీ చైర్మన్ దూదేకుల మౌలాలి అధ్వర్యంలో ఎద్దుల బల ప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు శిల్పా చక్రపాణిరెడ్డి పాల్గొని ఎద్దుల పోటీలను ప్రారంభించారు. ముందుగా బస్టాండ్ అవరణలో ఉన్న వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో 25 కుటుంబాలు వైసీపీలోకి చేరాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుగంగ ఆయకట్టు రైతులకు సాగునీటి అవసరాలు దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ చివరి దాక నీరు అందిస్తామని తెలిపారు. ఎద్దుల బలప్రదర్శన కార్యక్రమంలో మొదటి బహుమతి పెద్ద కొట్టాల బోడే శివకేశవ్‌రెడ్డి రూ. 50 వేలు, రెండవ బహుమతి జిల్లెల నాగిరెడ్డి, తదితర బహుమతలను గెలుపొందిన విజేతలకు వైసీపీ నాయకులు శివశంకర్, దూదేకుల మౌలాలి, అశోక్‌రెడ్డి, డేగిరెడ్డి కృష్ణారెడ్డి, శివలింగం, మీనిగె ఆశ్వేశ్వర, వెంకటరెడ్డి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ ముడిమెల పుల్లారెడ్డి, ఖాదర్‌వలి, ముమ్మడి శ్రీనివాసరెడ్డి, కొంగిస రామలింగేశ్వర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద తల్లిదండ్రులకు వరం కళ్యాణమస్తు పథకం

**ఆలూరు రూరల్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** నిరుపేద తల్లిదండ్రులకు ఓ వరం కళ్యాణమస్తు పథకం అని మొలగవల్లి కొట్టాల సచివాలయ కన్వీనర్ పత్తికొండ ప్రసాద్,వెల్ఫేర్ అసిస్టెంట్ రవికుమార్‌లు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లిళ్ల భారం కాకూడదనే లక్ష్యంతో ఏపి ప్రభుత్వం కళ్యాణమస్తు పథకాన్ని అమలు చేసేందుకు నిర్ణయించిందన్నారు. గత కొన్నేళ్లుగా ఈ పథకాన్ని నిలిపివేసినా నిబంధనలు సవరించి మళ్లీ అమలులోకి తీసుకొచ్చినందుకు నాలుగు నెలల క్రితం మొలగవల్లి కొట్టాలలో నివాసం ఉంటున్న నానికి మల్లయ్య కూతురికి పెళ్లి చేయడం జరిగింది. నానికి మల్లయ్య మాట్లాడుతూ నాది నిరుపేద కుటుంబం నాకు రూ.1లక్ష కళ్యాణమస్తు పథకం ద్వార లబ్ధిపొందానని నేను ఎప్పటికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతగా ఉంటానని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## బాబుజగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

**పత్తికొండ,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని జూటూరు గ్రామంలో బాబుజగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్నవయసు కుడుగా మంత్రిగా భాధ్యతలు చేపట్టారని భారతదేశ మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రిగా భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా సామాజిక న్యాయం,రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలను నిమ్న జాతీయులకు అందేవిధంగా కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని శ్యామ్‌కుమార్ అన్నారు. సాంబశివారెడ్డి,అశోక్‌కుమార్, ఈశ్వరప్ప, విజయ్‌మోహన్‌రెడ్డి, తిప్పన్న,నరసింహులు,దాదావలి,జూటూరు గ్రామ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## నేడు పి కోటకొండకు మంత్రి జయరాం రాక

**దేవనకొండ,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** నేడు మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో నిర్వహించే ఫ్యామిలీ డాక్టర్ వైద్యవిధానం కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం విచ్చేస్తున్నట్లు జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,ఎంపిపి లక్ష్మీదేవిలు బుధవారం ప్రభాతవార్తకు తెలిపారు. కావున కార్యక్రమానికి ప్రతిఒక్క వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కర్నూలు జిల్లాలో 216 వాహనాల వేలం..

**కర్నూలు క్రైమ్,ఏప్రిల్,05,ప్రభాతవార్త :** వివిధ నేరాల్లో అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన కేసుల్లో సీజ్ చేసిన మొత్తం 216వాహనాలకు ఏప్రిల్ 10న సోమవారం ఏప్రిల్ 11న మంగళవారం వేలం నిర్వహించబడుతుందదని కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ బుధవారం తెలిపారు.164 వాహనాలకు కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ లో 52 వాహనాలకు సి బెళగల్ పోలీసుస్టేషన్‌లో వేలం వేయనున్నారు.ఉదయం 10 గంటలకు ఆయా పోలీసు అధికారుల సమక్షంలో వాహనాల వేలం ప్రారంభమవుతుంది.ఆసక్తి ఉన్న వారు అదే రోజున తగిన ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గోనవచ్చు.వాహనాల వేలంలో పాల్గోనదలచిన వారు ఖచ్చితంగా క్రింది సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.మొదటగా వేలం పాట ప్రారంభకాక ముందే తగినధరావత్తుచెల్లించి టోకెన్ తీసుకోని వేలం పాటలో పాల్గోనాలన్నారు.ఆధార్ కార్డు ఖచ్చితంగా జిరాక్స్ తెచ్చుకోవాలన్నారు.వేలం పాటలో దక్కించుకున్న వాహనంకు సంబంధించిన వాహనం ధర మొత్తంను అదే రోజు సంబంధిత అధికారులకు చెల్లించి వాహనాలు స్వాధీనపరచుకోవచ్చన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి..

**కర్నూలు క్రైమ్,ఏప్రిల్,05,ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని ఆర్ఎస్ రోడ్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు జి మల్లికార్జున యాదవ్ శ్రీనివాసులుల చంద్రమోహన్ రాజులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప నేత అని దళితుల ఆరాధ్య దైవం అని ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేమని అందుకే నేటి కూడా ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇలాంటి నాయకులను స్ఫూర్తిగా తీసుకొని ముందుఏకు సాగాలని సూచించారు.బడుగు బలహీన వర్గాల ఆధశాజ్యోతిగా అదే విధంగా వారు అభివృద్ధి కృషిచేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**బనగానపల్లె,ఏప్రిల్5,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా రెవెన్యూ సిబ్బంది బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని స్థానిక యూటీఎఫ్ కార్యాలయం నందు యూటీఎఫ్ జిల్లా సహాయ అధ్యక్షులు సత్యప్రకాశం అధ్యక్షతన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు.అలాగే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దస్తగిరి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.అలాగే పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు సీనియర్ నాయకులు మూలింటి పెద్ద మునయ్య ఆధ్వర్యంలో ఎంఈఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ ఎన్. ప్రతాప్ అధ్యక్షతన బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయా కార్యక్రమాలలో గోడౌన్ డిప్యూటీ తహసీల్దార్ బాలేశ్వరరావు,ఆర్ఐ రాఘవేంద్రరావు,వీఆర్వో సంఘం అధ్యక్షులు సురేష్ కుమార్‌రెడ్డి,వీఆర్వోలు,రెవెన్యూ సిబ్బంది,యూటీఎఫ్ నాయకులు ఎన్.ప్రతాప్,సుధాకర్, యు.దస్తగిరి,ఎన్.సతీష్ కుమార్,వై.మనోహర్, టి.వి.నాగరాజు,కె.గోపాల్,ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బి.మాధవస్వామి,ఎల్.లక్ష్మణమూర్తి,కృష్ణారెడ్డి, ప్రసాదరెడ్డి,హనీఫ్, బాలపుల్లయ్య,స్వర్ణలత,వరలక్ష్మి,రేణుకాదేవి,నాగమణి,వెంకటయ్య,సిబ్బంది గౌస్‌మొహిద్దీన్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్.ప్రతాప్,జి.వెంకటనారాయణ,కోవెలకుంట్ల కత్తి ఓబులేసు మాదిగ, ఉప్పలపాటి ఎర్రన్న,పసుపుల నాగన్న,సీపీఐ నాయకులు సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబుజగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్05,ప్రభాతవార్త :**

దళితముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబుజగజ్జీవన్‌రామ్ 115 వ జన్మదిన వేడుకలను బుదువారంనాడు శ్రీశైలంప్రాజెక్టు కాలనీలో స్థానిక ఏంఆర్‌పిఎస్ ఆద్వార్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈక్రమంలోనే స్థానిక బాబు జగజ్జీవన్‌రామ్ మెమోరియల్ భవనం వద్ద వి గ్రహనికి పలువురు దళిత నేతలు పూలమాలలు వేసి నివాళాలు ఆర్పించారు.తదుపరి ర్యాలిగా బస్టాండు నందు గల వి గ్రహం వద్దకు చేరుకోని అక్కడ నాయకులు పూలమాలలతో ఘన నీవాళీలు అర్పించారు.ఈ నేపధ్యాంలోనే డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ ఈ దేశానికి చేసిన సేవలను వ్యక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ప్రోఫేసర్ శ్రీనివాసరావు,వి.లక్ష్మయ్య,యన్.సురేష్,ప్రేమ్‌కుమార్, దానియేలు,అశీర్వాదం,యం.డేవిడ్,నాగరాజు,తదితరులు పాల్గోన్నారు.

## నేడు వైఎస్సార్ ఆసరా పథక సమావేశం

**బనగానపల్లె,ఏప్రిల్5,ప్రభాతవార్త:**

వైఎస్సార్ ఆసరా పథక సమావేశాన్ని పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో శివరామయ్య బుధవారం తెలిపారు.ఈ సమావేశం ఉదయం 10గంటలకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడివో తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మండలంలోని లబ్దిదారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్05,ప్రభాతవార్త ;**

లోకకల్యాణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి (జ్వాలవీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## ఘనంగా 115వ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 05 ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక టీడిపి పార్టీ కార్యలయంలో మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు బాబు జగ్జీవన్ రామ్ 115 జయంతి వేడుకలు బుధవారం టిడిపి నాయకులు నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల దళితుల ఆశాజ్యోతి స్వాతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు నిరతరం మనం స్మరి ంచుకోవాలని ఆ మహనీయుని సేవలు, త్యాగాలను యువత గుర్తుపెట్టుకోవాలని వారి అడగుజాడాలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## గొప్ప పరిపాలనాధక్షుడు బాబూ జగ్జీవన్‌రామ్..

**కోసిగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**

జీవితమంతా దేశ సేవకు అంకితం చేసి నవ భారత నిర్మాణంలో అవిరళ కృషి చేసిన డా.బాబు జగ్జీవన్‌రామ్ పాత్ర చిరస్మరనీయమైనదని, ముఖ్యంగా జగ్జీవన్‌రామ్ గొప్ప పరిపాలనాధక్షుడని ఎంయస్‌పి జిల్లా కో-కన్వీనర్ దుర్గప్ప, జిల్లా కన్వీనర్ చింతకుంట నాగరాజులు అన్నారు.. గురువారం కోసిగిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఆవరణంలో ఎంఎస్‌పి, ఎంఆర్‌పియస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను నిర్వహించారు.. ముందుగా బాబు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు..ఈ సందర్భంగా చింతకుంట సామేల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దేశంలోని కోట్లాది ప్రజానీకానికి బాబు జగ్జీవన్‌రామ్ ఆదర్శనీయుడని కొనియాడారు..బీహార్ రాష్ట్రంలో 1908వ సంవత్సరం ఏప్రిల్ 5న జన్మించిన ఈయన తన అసమాన ప్రతిభతో అత్యున్నత పదవులను అందుకున్నారన్నారు..బాబు జగ్జీవన్‌రామ్ గొప్ప జాతీయ నాయకుడని, దేశానికి ఉప ప్రదానిగా పనిచేసాడన్నారు.. అంతేకాక ఆయన రైల్వే శాఖ మంత్రిగా పని చేసినప్పుడు రైల్వే బోర్డు ఏర్పాటు చేసారని, నార్త్, ఈస్ట్ ఇండియాని కలుపుతూ రైల్వేలైన్ ఏర్పాటు చేసారన్నారు.. ప్రపంచంలోనే గర్వించదగ్గ గొప్ప నాయకుడని, రాజకీయంగా మహామేదావి డా.బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు..1967-68లో తీసుకు వచ్చిన హరిత విప్లవానికి ఆద్యుడని, అలాంటి మహనీయుడుని స్మరించుకోవడం కోసం జయంతి వేడుకలను నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు..దళిత చైతన్య ఉద్యమాలలో ఆయన ప్రజారంగంలో ప్రవేశించి అంచెలంచెలుగా పై కెదిగి అర్థ శతాబ్దానికి పైగా దేశ వ్యవహారాలలో ప్రధాన పాత్ర పోషించారని, వారు ఏ పదవి చేపట్టినా సమర్థవంతగా నిర్వహించి, ప్రజలకు ఎన్నో సౌకర్యాలు కలగచేస్తూ ఆ పదవికే గౌరవం తీసుకువచ్చాన్నారు..ఈ కార్యక్రమంలో దళత నాయకులు ప్రకాష్, వందగల్లు నరసింహులు, ఈరన్న, కోడి ఉరుకుందప్ప, చంద్రప్ప, వెంకటేష్, శ్రీనివాసులు, నాగేష్, దళిత సీనియర్ జర్నలిస్టులు విజయ్‌కుమార్, కొమ్ము రామన్న, ఎంసీ,ఈరన్న, తదితరులు పాల్గొన్నారు..

## వాల్మీకి నాయకులు అరెస్ట్

**హొళగుంద,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఉన్న 8జిల్లాల్లోని వాల్మీకి బోయలను ఒకేసారి ఎస్‌టిలో చేర్పించే విధంగా తీర్మాణం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేస్తూ వాల్మీకులందరు కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇంటిని నేడు ముట్టడిస్తారని తెలుసుకున్న పోలీసులు వాల్మీకి బోయ సంఘం జిల్లా నాయకుడు ఎల్లార్తి అర్జున్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతినాయుడులు ఇద్దరిని పోలీసులు ముందస్తు అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఎల్లార్తి అర్జున్,క్రాంతినాయుడులు మాట్లాడుతూ ఒకే రాష్ట్రం..ఒకే కులం..ఒకే రిజర్వేషన్ కావాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముమ్మందు జరగబోయే వాల్మీకి ఉద్యమానికి నాంది అని మన వాల్మీకి జాతికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు.. వాల్మీకి సహోదరులు ఎస్‌టి సర్టిఫికేట్ తీసుకునేంత వరకు మా పోరాటాలను ఆపేది లేదన్నారు.

## పేదల అశాజ్యోతి బాబుజగజీవన్‌రావు

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి బాబు జగజీవన్‌రామ్ మేజరు గ్రామ పంచాయితీ ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. బుదవారము బాబుజగజీవనరామ్ జయంతిని పురస్కరించకుని స్థానిక గ్రామ పంచాయితీల్లో అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

**నందవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన స్థానిక రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటి తహాశీల్దార్ రఘువీరా డా.బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం రెండు నిమషాల పాటు మౌనం పాటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా, ఉప ప్రధానిగా దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ జెర్మియా, సచివాలయ సిబ్బంది హనుమంతు, కిశోర్, లక్ష్మన్న, మాదన్న, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన కులాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రావు

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** అణగారిన కులాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రావు అని తహాశీల్ధార్ పుల్లయ్యయాదవ్ అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని తహాశీల్ధార్ కార్యాయలంలో తహాశీల్ధార్ ఆధ్వర్యంలో బుదవారం బాబు జగ్జీవన్‌రావు 116 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోదుడుగా ఆయన దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయన్నారు. అదే విదంగా ప్రెండ్స్ హెల్ప్ యూత్ ఆధ్వర్యలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ మౌలా బాష, ఆర్ఎంపి డాక్టర్ ఎర్రన్న, మల్లయ్య, సుదర్శన్, వెంటేశ్వర్లు, సామేల్, షర్ఫుద్దీన్, శాలుబాష, రంగారెడ్డి, శ్రీరాములు, నాగేంద్ర,నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

VASTU HOUSING FINANCE

VASTU HOUSING FINANCE CORPORATION LIMITED
A Public Ltd. Company Incorporated under the Companies Act, 1956
Date of Incorporation. 04.02.2005; CIN: U65922MH2005PLC272501,
Registered & Corporate Office: Unit Nos. 203 & 204, 2nd Floor, A wing, Navabharat Estates, Zakaria Buner Road, Sweri (West) Mumbai - 400015Tel No:022-24190911;
Email :cs@vastuhfc.com Website : https;//www.vastuhfc.com;

SHIFTING OF BRANCH OFFICE

The Branch office of Vastu Housing Finance Corporation Limited ("Company") at Kurnool shall be shifted to the new premises as mentioned below from 26th June, 2023 (effective date) :

| OLD ADDRESS | NEW ADDRESS |
| --- | --- |
| D.No. : 40/304-FF-1 & FF-2, 1st Floor, S.S.P. Arcade, Beside R.R. Hospital, Near Mourya Inn Hotel, Bhagya Nagar, KURNOOL, Andhra Pradesh - 518004 | 1st Floor, No.40/37-L-2-B, SMR Square, Beside LIC Office, River View Colony, Near Mourya Inn Hotel, Kurnool, Andhra Pradesh - 518004 |

The Old Premises will remain operational till 25th June, 2023 From 26th June, 2023 onwards, all transactions / customer service requests of the Company should be sent to the new address only.
In case of any any queries, you may contact us at:customercare@vastuhfc.com
Address : Unit Nos.203 & 204, 2nd Floor, A wing, Navabharat Estates, Zakaria Bunder Road, Sewri (West), Mumbai - 400015

# మహిళా అభ్యున్నతికి సిఎం జగన్ ఎనలేని కృషి.. : మంత్రి గుమ్మనూరు



**ఆలూరు/హొళగుంద,ఏప్రిల్ 5,ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతికి పెద్దపీఠ వేస్తూ నిరంతరం ఎనలేని కృషి చేస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం హొళగుంద మండలంలోని వైఎస్సార్ ఆసరా 3వ విడత వారోత్సవాల కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి జయరాంకు వైకాపా మండల కన్వీనర్ షఫీవుల్లా ఆధ్వర్యంలో మండలంలోని వైకాపా నాయకులు, కార్య కర్తలు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా హొళగుందలోని ప్రభుత్వ జూనియర్ ఆవరణలో నిర్వహిం చిన కార్యక్రమంలో మంత్రి జయరాం మాట్లాడుతూ సిఎం జగన్ నాలుగేళ్ల సుపరిపాలనలో మహిళల అభ్యున్నతి కోసం పెద్దపీఠ వేస్తూ వారి అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో భాగంగా అక్కచెల్లెమ్మకు ఇచ్చిన మాట కోసం రాష్ట్రం మొత్తం మీద 3వ విడత ఆసరా చెక్కులను అందచేస్తూ ప్రతి మహిళ మదిలో ముఖ్యమంత్రి జగన్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ప్రతి మహిళ తమ స్వశక్తితో ఉన్నత స్థాయికి చేరుకుని తమ కుటుంబ జీవనశైలి మార్చుకుని వ్యాపా రవేత్తగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. హొళగుంద మండల పరిధిలోని నెరణికి గ్రామానికి చెందిన శశికళ అనే పొదుపు మహిళ మాట్లాడుతూ తాము పొదుపు సంఘంలో లోన్ తీసుకుని రోజు రూ.1000లు చొప్పున సంపాదిస్తూ కుటుంబానికి అండగా ఉంటున్నామని మంత్రి ఎదుట వివరించారు. ఆలూరు నియోజకవర్గంలో ఉన్న 6మండలాల్లోని మహిళలు పొదుపు సంఘాల్లో రుణాలు తీసుకుని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు జగనన్న అండగా ఉంటారని మంత్రి జయరాం తెలిపారు. హొళగుంద మండల వ్యాప్తంగా 3వ విడత ఆసరా పథకం 199మహిళా సంఘాల గ్రూపులకు సంబంధించిన రూ.65లక్షల మెగా చెక్కును మహిళలకు పంపిణీ చేసి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళలు సిఎం జగనన్నకు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జయరాంకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబునాయుడు హయాంలో పొదుపు మహిళలకు పసుపు, కుంకుమ పేరుతో మసి పూసి మాయ చేశారని ఆరోపించారు. అందుకే 2019ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పారన్నారు. నారా లోకేష్ సిఎం జగన్‌ను తిట్టేందుకే యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్నారని ప్రజల కోసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రతి అక్కచెల్లెమ్మ సిఎం జగన్‌కు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో పొదుపు మహిళలు రుణాలు తీసుకోవ డంలో.. రుణాలు చెల్లించడంలో..కర్నూలు జిల్లాలోనే ముందుండి జిల్లాలో అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్య క్రమం లో హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రంగమ్మ,ఎంపిపి తనయుడు ఈసా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప,వైకాపా యువ నాయకులు కెంచప్ప, సింగిల్‌విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున, కోగిలతోట సర్పంచ్ తనయుడు నాగప్ప, మాజీ సర్పంచ్ వెంకటేష్, మార్లమడికి సర్పంచ్ తనయుడు రమేష్,ఎంపిడిఓ దాసనాయక్,ఆర్ఐ దినోజ్‌రాజశేఖర్,వెలుగు ఏసి నవీన్,ఏపిఎం హనుమంతు,సిసి ఓబులేష్, వెలుగు సిబ్బంది,వైసిపి సీనియర్ నాయకులు సింధువళం హనుమప్ప, కోఆప్షన్‌మెంబర్ సాయిభేష్,వైసిపి నాయకు లు షేక్షావలి,మాజీ సర్పంచ్ అయ్యాళప్ప, లింగంపల్లి మౌనేష్,లింగంపల్లి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమఠంలో ఘనంగా.. పీఠాధిపతి వర్ధంతి(జన్మదిన) వేడుకలు

**– పీఠాధిపతికి అభ్యంగణ స్నానం – వివిధ రకాల హోమాలు నిర్వహణ**

**మంత్రాలయం,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:**

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల వర్ధంతి(జన్మదిన) వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం అధికారులు,సిబ్బంది,భక్తుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పీఠాధిపతికి నారీకృత నీరాజనం,తైల అభ్యంగణ స్నానం చేయించారు.ఎస్‌జిఎస్ విధ్యార్థులతో స్వామివారికి తైల అభ్యంగణం చేశారు.అనంతరం ఆయుష్యహోమం,ధన్వంతరి హోమం,పవమాన హోమం అదేవిధంగా మృత్యుంజయ హోమం నిర్వహించారు.శ్రీమఠం సిబ్బంది పీఠాధిపతికి గజమాలతో ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత,ప ండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్,ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్ జోషి,అసిస్టెంట్ మనేజర్ ఐపి నరసింహమూర్తి,ఈఈ సురేష్ కోణాపూర్,బ్రిది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నీటి సమస్యను పరిష్కారించిన ఎమ్మెల్యే



**వెలుగోడు,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:**

జమ్మినగర్‌లోని వడ్డెపేటలో నీటి సమస్యతో చాల ఇబ్బందులు పడుతున్నామని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్తానికులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో స్పంధించిన ఎమ్మెల్యే సంభంధిత అధికారులను పిలిపించి నీటి ఇబ్బందిని తొలగించాలని ఆదేశించారు. బుధవారం అధికారులు, నాయకులు కాలనీలో బోరు వేయించడంతో స్తానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల జైపాల్,ఎం.పి.పి,లాలం రమేష్, ఉపాధ్యాక్షులు శంకర్‌నాయక్, ఇలియాస్‌ఖాన్, తెలుగురమణ, షంషీర్, బాష తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న

**– కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**



**కర్నూలు రూరల్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :**

జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగనన్న అని రాష్ట్ర ప్రజలు అంటున్నారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి సంబంధించి కోడుమూరు నియోజకవర్గం వైకాపా పార్టీ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తూ సంక్షేమ పథకాలు అన్ని వారి పేరు మీదే అమలు చేస్తున్నామన్నారు. గత 70సం။ల పాలనలకు భిన్నంగా ప్రస్తుతం రాష్ట్రంలో సంక్షేమ పరిపాలన కొనసాగుతుందన్నారు. ఎన్నికలకు ముందు చెప్పిన అన్ని హామీలను నెరవేర్చిన ఘనత కూడ ముఖ్యమంత్రి జగన్‌కే చెల్లుతుందని ఆయన తెలిపారు. తమ పరిపాలన నచ్చితేనే ఎన్నికల్లో ఓటు వేయాలని అడుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని సుధాకర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం మొదటి ప్రాధాన్యత ఓట్లలో వైకాపా ప్రభుత్వానికే అధిక ఓట్లు వచ్చాయని టిడిపి రెండవ ప్రాధాన్యతతో గెలిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైతం ఒంటరిగానే పోటీ చేసి గెలుపొందుతామని ఎమ్మెల్యే తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల జడ్‌పిటిసి ప్రసన్నకుమార్,కన్వినర్లు,గృహ సారథులు, కర్నూలు మండల వైస్ ఎంపిపి నెహెమ్యా,ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్,కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు,బి తాండ్రపాడు మాజీ ఎంపిటిసి చిన్న లక్ష్మన్న,సాక్షి గోపాల్,శివరామపురం వైసిపి నాయకులు మల్లె శివుడు,కర్నూలు మండల ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,వైసిపి నాయకులు,అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందికొట్కూరులో పసుపు జెండా ఎగరాలి

**నందికొట్కూరు,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేస్తున్న యువదళం పాదయాత్రలో నందికొట్కూరు నియోజకవర్గం టి.డి.పి. అధికార ప్రతినిధి డా.కాకరవాడ చిన్న వెంకటస్వామి పాల్గొని లోకేష్‌బాబుకు సంఘీబావం తెలుపగా నందికొట్కూరులో పసుపు జెండా ఎగరాలి అని భుజం తట్టారు. బుధవారం రాప్తాడు, అనంతపురం నియోజకవర్గంలో సాగుతున్న పాదయాత్రలో లోకేష్‌బాబును కలిసి ఆయనతో పాటు యాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా లోకేష్‌బాబు కాకరవాడతో మాట్లాడుతు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు సంయుక్తంగా గెలుపేద్యేయంగా కృషి చేయాలని,ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని, మీకు పార్టీ నాయకత్వం అండగా ఉంటుదని, ప్రభుత్వం మీద వస్తున్న వ్యతిరేకతను ప్రజలలో తీసుకెళ్ళాలని, 2024లో టి.డి.పి. అధికారం చేపడుతుందన్నారు. జగన్ ప్రభుత్వంపై ప్రజలలో, యువతలో వ్యతిరేకత వ్యక్తం అవుతున్నదని అందుకు ఇటీవలే జరిగిన పట్టభద్రుల, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిరూపించాయని, మీరు కష్టపడాలని ఆయన సూచించినట్లుగా కాకరవాడ తెలిపారు.



# రోడ్డున పడ్డ దివ్యాంగుడు..

**కలెక్టరు గారు దివ్యాంగుడైన ముల్ల సాదిక్‌వలిని ఆదుకోండి**

**రేవనూరు(కోవెలకుంట్ల)ఏ ప్రిల్ 5,ప్రభాతవార్త**

విధి వక్రీకరించిన మొక్కబోని విశ్వాసముతో దర్గా వద్ద చిన్న దుఖాణము పెట్టుకుని జీవనము సాగించే ముల్ల సాదిక్ వలి గ్రామస్తులు చెప్పిన మాటవిని ఉన్న దుఖాణం తొలగించుకోవడము నేడు అదే గ్రామస్తులు మాట మార్చడముతో చివరకు నా కుటుంబము రోడ్డు న పడిందని మీరే ఆదుకోవాలని జిల్లా కలెక్టరును కోరారు. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల మండలంలోని రేవనూరు గ్రామంలో ప్రతి గురువారము దర్గాకు వేలాది మంది భక్తులు వస్తారు.అక్కడ వికలాంగుడైన ముల్ల సాదిక్ వలి చిన్న దుఖాణం ఏర్పాటు చేసుకుని జీవనము సాగిస్తుండేవాడు. అయితే అక్కడ చిన్న పాటి గుడిసెలుగా ఉన్న వాటిని తొలగించి రూములు నిర్మిస్తామని గ్రామపెద్దలు చెప్పారు.అయితే ముల్ల సాదిక్ వలి దర్గా పూజారి అయిన ముత్తువల్లి గఫార్‌కు తమ్ముడు కావడముతో దర్గాకు ఎదురుగా ఉన్న పంచాయితీ స్థలము ఈ చిన్న దుఖాణం పెట్టుకుని స్వామి వారి చిత్రపటాలు పూజకు కావల్సిన ఇతర సామాగ్రిని అమ్ముకుంటు 30సంవత్సరాలుగా జీవనము సాగిస్తున్నాడు,అయితే పంచాయితీ స్థలములో రూముల ఏర్పాటు చేస్తే గ్రామానికి అదాము వస్తుందని చెప్పారు. అందుకే సాదిక్ వలి, మరో వ్యక్తికి సంబందించిన దుఖానాలను తొలగించారు.అయితే ఇక్కడ రూములో నిర్మించి ఎలాంటి నిబందనలు లేకుండా నీకేదానిని బాడుగకు ఇస్తామని గ్రామపెద్దలు అగ్రిమెంటు కూడా వ్రాసి ఇచ్చారు. అయితే ఇది 2017లో జరిగింది.అక్కడ 7రూములు నిర్మిణము జరిగింది.అయితే అ రూములన్నింటిని గ్రామపం చాయిత ఈస్వాదీనము చేసుకుంది, గ్రామాబివృద్దికోసం వచ్చే బాడుగులను వాడుకుంటుందనే వాదన ఉంది. అ రూములకు ఒక్కొక్క దానికి రూ 200ప్రకారము పన్ను చెల్ల్లిస్తున్నారని పంచాయతీ సెక్రటరీ అంటున్నారు. అయితే తనకు రూము ఇస్తామని చెప్పి డిపాజిట చెల్ల్లించాలని నిబందనలు పెట్టుతున్నారని వాపోయారు. నాడు కాలి చేసే సమయంలో ఎలాంటి షరతులు లేకుండా ఇస్తామని చెప్పారని నేడు మాట మార్చి తనకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి కూడా తీసుకుని పోవడము జరిగిందని చెప్పారు. అలాగే తాను హైకోర్టు నుండి దానిపై స్టే అర్డరు కూడా తెచ్చానని దానిని ఎవరు పట్టించుకోవడము లేదని అంటున్నారు.తాను గ్రామ పంచాయితీకి చెల్లించే పన్ను చెల్లించడానికి సిద్దమే అన్నారు.అలా కాకుండా అదిక మొత ్తంలో చెల్లించలేని వాపోయారు. వికలాంగుడైన తాను అదిక మొత్ ్తం ఎక్కడ నుడి తీసుకుఇన రావాలి.ఇది ఇలా ఉంటే దర్గా వద్ద ఉన్న రూములు సవాల వేస్తున్నామని టాంటాం వేయంచారు. అయితే నేటికి ఎలాంటి వేలం జరుగు లేదు. ఈవిషయంపై ఈఓఆర్డి రాదిక, పంచాయితీ సెక్రటరీ నాగమల్లేశ్వరిదృష్టికి తీసుకుని పోగా టాం టాం వేయించిమా మేము పంచాయిత తరుపు నుండి ఎలాంటి టాం టాం వేయలేదని గ్రామస్తులు వేయించారని పంచియతీకి సంబందించిన రూములు వేలం వేసే సమయంలో జిల్లా పంచాయితీ అదికారి అనుమతి కావల్సి ఉందని అయన అనుమతి లబిస్తే వేలం వేస్తామని వారు సమాదానము ఇవ్వడము వారి వంతు అయింది.ఏది ఏమైన వికలాంగుడైన సాదిక్ వలికి కలెక్టరు న్యాయం చేయాలని కోరుకుందాం



## అక్కచెల్లెమ్మలను మహారాణులను చేయడమే లక్ష్యం

**–ఎమ్మెల్యే ఎర్రకోట**





**నందవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని రంగాల్లో అక్కాచెల్లెమ్మలను మహారాణుల చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి అన్నారు. అసరా వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రమైన నందవరం స్థానిక సచివాలయ అవరణలో మండల వైసీపీ కన్వీనర్, గ్రామ ఉప సర్పంచ్ శివారెడ్డి గౌడ్ సభ ఏర్పాటు చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన బాబుజగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా మండలంలోని 648 సంఘాలు, 6410 మంది మహిళలకు రూ,2,59,70,000 వేల మెగా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈసందర ్బంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికింగా నిలదొక్కుకోవడానికి అనాడు పాదయాత్రలో రుణమాఫీ సొమ్మును నాలుగు విడతల్లో ఇస్తానని జగన్‌మోహన్‌రెడ్డి హామి ఇచ్చి వరుసగా మూడవ ఏడాది కూడ మాట నిలబెట్టుకున్నారన్నారు. మూడవ విడత ఆర్థికసహాయాన్ని అక్కచెల్లెమ్మలకు అందజేయడం జరిగిందన్నారు. ఎంతసేపు ముఖ్యమంత్రిపై బురదజల్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా ప్రతిపక్ష పార్టీలు సాగుతున్నాయని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలకు జగన్ మంచిచేస్తుంటే వీరందరు ఓర్చుకోలేక ఇలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన హామిలలో 90 శాతం అమలు చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందంటే అది వైసీపీ ప్రభుత్వమేనని గర్వంగా చెప్పారు. ఇప్పటి యువత మద్యానికి బానిసై గ్రామాల్లో చిన్న చిన్న కుటుంబాలకు కోల్పోతున్నారన్నారు. పల్లెల్లో తమ బిడ్డలను బాగ చదివించుకొని ఇంజనీర్లను చేయాలన్నారు. అనంతరం లబ్దిదారులతో కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల ఎంపిపి లక్ష్మీదేవమ్మ, డిప్యూటి తహాశీల్దార్ రఘువీరా, ఎంపిడిఓ కృష్ణమూర్తి, ఎపిఎం వీరన్న, నందవరం సర్పంచ్ తోట సావిత్రి, కనకవీడు సీనియర్ నాయకుడు లక్ష్మీకాంతరెడ్డి,జడ్పీటిసి నిఖీల్ చక్రవర్తి, ముగతి సర్పంచ్ వీరుపాక్షీరెడ్డి, సోమలగూడురు వెంకటేశ్వర్‌రెడ్డి, పల్లె శంకర్‌రెడ్డి, పెద్ద కొత్తిలి సర్పంచ్ శివన్న, మాచాపురం గాలెన్న, ఇబ్రహీంపురం ప్రకాష్‌రెడ్డి, నాగలదిన్నె హతావుల్లా షెక్ అహమ్మద్, కైరవాడి చాంద్, నందవరం ఎంపిడిసి భాస్కర్, నందవరం వైసీపీనాయకులు ఎల్లాగౌడ్, రమేష్‌గౌడ్, దత్తప్పగౌడ్,బసవరాజ్ గౌడ్, వార్డుమెంబర్ రామాంజనేయులు, సుగురప్ప, చుక్క బుద్ద మల్లేష్, బంగారి, ఆదాము, బుజ్జిబాబు, డ్వాక్రా మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా తెలుగుదేశం పార్టీ

**–వారి స్థలాలను అన్యాక్రాంతం కానివ్వం**



**కర్నూలు న్యూటిసి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** కర్నూలు నగర సరిహద్దులోని దిన్నెదేవరపాడు పరిధిలో 2009లో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కోసం జగన్నాధగట్టు సమీపంలోని 15.75 సెట్ల స్థలాన్ని ప్రభుత్వం నిర్ణయించిమార్కెట్ రేటు ప్రకారం రూ.65 లక్షల చెల్లించి తీసుకోవడం జరిగింది. అయితే ఇటీవల ఈ స్థలం నుండి ఎర్రమట్టిని అక్రమంగా రవాణా చేస్తు అధకార వైకాపా నాయకుల కన్నుసన్నుల్లో పక్కనే ఉన్న జగన్నాధగట్టుకు కూడ సుమారు 30 అడుగుల మేర త్రవ్వి సొమ్ముచేసుకున్నారని జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి, కోడుమూరు ఇంచార్జీ అకేపోగు ప్రభాకర్ సందర్శించిన సందర్బంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వారికి అన్యాయం జరగనీవ్వమని తెలిపారు. ఈసందర్బంగా సోమిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుతం స్థలంలోకొంత మంది అధికార పార్టీకి చెందిన వారు అక్రమంగా ఎర్రమట్టిని త్రవ్వి ప్లాట్లు వేసిన రాళ్ళను కూడ తొలగించి మట్టిని తరలించారని విమర్శించారు. ఒక దిన్నెదేవరపాడు ప్రాంతంలోనే కాక జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడ అ క్రమ మైనింగ్‌కు అధకార వైసీపీ నాయకులు కొనసాగిస్తున్నారని జిల్లా కలెక్టరు, మైనింగ్ అధికారులు ఈవిషయంలో చొరవ తీసుకొని అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని కోరారు.కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్రకుమార్, సత్రం రామకృష ్ణుడుపాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ఘన సన్మానం

**తుగ్గలి,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో వైఎస్సార్ ఆసరా మూడవ విడత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీదేవమ్మను వైస్ ఎంపిపి ఎర్ర నాగప్ప,గ్రామ వైసిపి నాయకులు మానుకింద దివాకర్,సుధాకర్,పసుల హనుమన్నలతో పాటు మరింతమంది కలిసి గజమాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గుంతాదేవి,మానుకింద రమేష్,మానుకింద సుంకన్న,మానుకింద రవితో పాటు పలువురు వున్నారు.

# రియల్టర్‌గా మారిన కోడుమూరు ఎస్.ఐ

**- ప్యాలకుర్తిలో శాంతి భద్రతలు విఘాతం కల్గిస్తే సహించేది లేదు**

**- మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట, మణిగాంధీ**



**కోడుమూరు,ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** కోడుమూరు ఎస్.ఐ రియల్టర్‌గా మారాడని మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట ప్రకాష్‌రెడ్డి,మణిగాంధీలు ఆరోపించారు. కోడుమూరు మండలం పాల్యకుర్తి గ్రామంలోని మూడవ వార్డులో వివాదాస్పదంగా మారిన పంచాయతీ స్థలం విషయంపై వారు బుధవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు భారీగా అక్కడికి చేరుకున్నారు. తమ కాలనీల్లో మురికి నీరు కిందకు వెళ్ల కుండా ఎస్.ఐ రస్తాకు గోడను నిర్మించారని మహిళలు అంతా ఆ నేతలకు వారి గోడును వివరించారు. అంతే గాక కోడుమూరుకు చెందిన నేర ప్రవృత్తి కల్గిన ఎరుకలి వారిని ఇక్కడికి పిలిపించి ప్రజలను బెదిరించడమే గాక అసభ్యపదజాలంతో దూషింపజేశారని వారికి విన్నవించారు. గ్రామంలో దాదాపు 70 కుటుంబాల ప్రజలు ఉన్న కాలనీల్లో ఏర్పాటు చేసిన మురికి కాల్వల నీరు అంతా ఊరి చివరకు వెళ్లాల్సి ఉందని, ఈ నీరు కిందకు వెళ్ల కుండా చూస్తున్నారని గ్రామ ప్రజలకు ఈ సమస్యను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని నేతలను కోరారు. అనంతరం నేతలు కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, ఎం.మణిగాంధీలు మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అధికారి ప్రజలకు అశాంతి కల్గించడంపై మండిపడ్డారు. గ్రామంలో వైసీపీ నాయకులు రమేష్,విజయయాదవ్,సిరిబాబులు గ్రామ కంఠ స్థలాలను కబ్జాచేసి సొమ్ము చేసుకొని ఆ స్థలాన్ని ఎస్.ఐకి విక్రయించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే తాము సహించేది లేదని, ఈ సమస్యపై ఎంత వరకైన పోరాటం చేసేందుకు సిద్దమన్నారు. గ్రామంలో ప్రజలకు అన్యాయం జరుగుతుంటే ఇక్కడ ఉన్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, కోడుమూరు వైకాపా సమన్వయకర్త,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిలు నోరు మిదపక పోవడం విచారకరమన్నారు. ఎస్.ఐగా ఉద్యోగం చేయమ ంటే రియల్ వ్యాపారాలు చేయడమే గాక , అక్రమ ఇసుక వ్యాపారాలు, అనుమతులు లేకుండా గ్రావెల్ తరలింపు చేస్తూ భారీ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇలా అవినీతికి పాల్పడుతున్న పోలీసులు ఇప్పటికే కోడుమూరు పోలీసు సర్కిల్‌లో ఇద్దరు ఎసీబిలో వలలో చిక్కారన్న విషయం వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామ కంఠ స్థలంకు ఎంతకు విక్రయించారో ఆ స్థలంను తనకు అమ్మాలని దానికి సంబంధించిన డబ్బును తానే చెల్ ్లించి ఆ స్థలాన్ని గ్రామస్థులకు అందిస్తానని వారు హామిచ్చారు. వీరి వెంట ప్యాలకుర్తి మాజీ సర్పంచ్ రంగన్న,గ్రామస్తులు జుట్ల వెంకటేశ్వర్లు గూడూరు టీడీపీ నాయకులు దండు సుందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి

**– సీఎం జగన్ మెచ్చిన విద్యార్థినికి ఫీజు చెల్లించిన ఎంపీ**



**మిడుతూరు, ఏప్రిల్05, ప్రభాతవార్త ;** మండలంలోని జలకనూరు గ్రామానికి చెందిన సుబ్బరాయుడు కూతురు జ్యోతిర్మయి ఇంటర్ సెకండియర్ బైపీసీ చేరడానికి చెల్లించాల్సిన పూర్తి కాలేజీ ఫీజును నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి చెల్లించి విద్యార్థినికి బంగారు భవిష్యత్‌కు బాట వేశారు. మండలకేంద్రమైన మిడుతూరులో కస్తూర్బా పాఠశాలలో 2020 సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న జ్యోతిర్మయి కర్నూలు జిల్లా కేంద్రంలోని ఎస్టీబీసీ కాలేజీ ఆవరణలో కంటి వెలుగు కార్యక్రమానికి హాజరైన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభలో జ్యోతిర్మయి ప్రసంగానికి ముగ్దుడైన సీఎం విద్యార్థినిని అభినందించారు. ఇది ఇలా ఉండగా ఇటీవల జలకనూరు గ్రామంలో వడగండ్ల వానకు నష్టపోయిన పంట పొలాలను నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పరిశీలించడానికి వచ్చారు. ఆ సమయంలో జ్యోతిర్మయి తండ్రి సుబ్బరాయుడు తన కుమార్తె డాక్టర్ కోర్సు చదవాలని ఆశిస్తుందని, అయితే తమ ఆర్థిక పరిస్థితి సరిగాలేదని, నా కుమార్తె ప్రస్తుతం కర్నూలులోని ప్రయివేట్ కాలేజీలో మొదటి సంవత్సరం బైపీసీ చదువుతుందని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. కాగా ఎంపీ స్పందిస్తూ విద్యార్థి ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తి అయ్యాక తనను కలవాలని సూచించారు. దీంతో బుధవారం విద్యార్థిని తండ్రి, గ్రామ ఎంపీటీసీ హరిసర్వోత్తమరెడ్డి, రవికుమార్, పుల్లయ్యలు ఎంపిని కలవగా చెప్పిన మాట ప్రకారం ఇంటర్ రెండో సంవత్సరం బైపీసీకు సంబంధించిన పూర్తిస్థాయి ఫీజు ఎంపీ చెల్లించారు. భవిష్యత్‌లో అవసరమైతే విద్యార్థిని ఉన్నత చదువులు చదవడానికి సహకరిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. దీంతో వారు ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలకు మేము ఏమి చేసింది వివరిస్తాం



**నందికొట్కూరు,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:**

గత ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసింది మేము అధికారంలోకి వచ్చాక ఏమి చేసింది ప్రజలకు వివరిస్తామని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ తెలిపారు. బుధవారం స్తానిక పార్టీ కార్యాలయంలో ఉపప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ 115వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం ద్వారా ఈ నెల 7వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రజలలోకి వెళతామని ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకొని సంభంధిత అధికారుల ద్వారా పరిష్కారించడం జరుగుతుందని, వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అందరి కష్టాలు గుర్తించి అధికారం చేపట్టగానే పరిష్కారించడం జరిగిందని ఇంకా ఏమైన వుంటే తెలుసుకొని పరిష్కారిస్తామన్నారు. కార్యకర్తలు, గృహాసారధులు, సచివాలయ సిబ్బంది సంయుక్తంగా ప్రజల వద్దకు వెళ్ళాలని గత ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమిలేదని, ప్రతి ఇంటికి అర్హతను బట్టి సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రిదేనని ఆయన తెలిపారు. అనంతరం జగనన్నే మా భవిషత్తు పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమ డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ రమాదేవి,కౌన్సిలర్లు జాకీర్‌హుస్సేన్, ధర్మారెడ్డి, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు సగినేల వెంకటరమణ, సింగిల్ విండో అధ్యక్షులు సగినేల ఉశేనయ్య, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి డా.వనజ, వైకాపా నాయకులు రిటైర్డ్ ఎస్సై జాన్, తమ్ముడపల్లి విక్టర్, బిజినవేముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబుజగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

**– మంత్రి గుమ్మనూరు జయరాం**

**ఆలూరు,ఏప్రిల్ 5,ప్రభాతవార్త :** స్వాతంత్ర్య ఉద్యమ నేత,సంస్కరణ వాది బాబుజగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉపప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ స్ఫూర్తి అందరికి ఆదర్శమన్నారు. బాబుజగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,మండల కన్వీనర్ వీరేష్,అరికెర బొగ్గుల ఈరన్న,హొళగుంద వ్యవసాయ బోర్డు అడ్వైజరింగ్ చైర్మన్ ఇంగళదహాల్ మల్లికార్జున,నాయకులు దీపక్ తదితరులున్నారు.

